

## ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ ప్రచురణపై అభ్యంతరాలుంటే తెలపాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో

16వ పేజీలో...

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 11, డిసెంబర్ 2024 16 పేజీలు

# పంచాయతీ ఎన్నికల.. హడావుడి

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో : 2025 జనవరిలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతుంది. కుటుంబ సమగ్ర సర్వే పూర్తయింది. కుటుంబాల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారు. దాదాపు నమోదు ప్రక్రియ పూర్తయింది. దీంతో గ్రామపంచాయతీలకు ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం సిద్ధమవుతుంది. ఇప్పటికే ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమై సంవత్సరం కావస్తుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తుంది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయో ఆయా మండలాల్లో ప్రదర్శించారు. వీటిపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 లోపు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈనెల 13న వాటిని పరిష్కరిస్తారు. పోలింగ్ కేంద్రాల తుది జాబితా పై ఈనెల 16న ఆయా జిల్లా కలెక్టర్లు నిర్ణయం తీసుకుంటారు. ఈనెల 17న ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తుది జాబితాను విడుదల చేస్తారు.




ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1688 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 323, జనగామ జిల్లాలో 281, మహబూబాబాద్ జిల్లాలో 461, ములుగు జిల్లాలో 174, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 241, హన్మకొండ జిల్లాలో 208 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 83 మేజర్ గ్రామపంచాయతీలు ఉన్నాయి. అధికారులు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్న నేపథ్యంలో గ్రామాల్లో హడావుడి ప్రారంభమైంది. రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో జనవరిలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతాయని గట్టి నమ్మకంతో రాజకీయ పక్షాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆయా రాజకీయ పార్టీలు ప్రణాళికాబద్ధంగా ఎన్నికల్లో ఆధిపత్యాన్ని సాధించేందుకు పావులు కదుపుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ తుది జాబితాను విడుదల చేశారు. ఇక పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించాల్సి ఉంది. అదే పనిలో అధికారులు

2లో..

ఎన్నికల ఏర్పాట్లలో... అధికార యంత్రాంగం

పోలింగ్ కేంద్రాల గుర్తింపు

ఈనెల 12 వరకు అభ్యంతరాల స్వీకరణ

ఈనెల 17న పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1688 గ్రామపంచాయతీలు

బ్యాలెట్ పత్రాల ముద్రణకు చర్యలు

16వ పేజీలో...



## అదాని గ్రూప్ అవినీతిపై పార్లమెంట్‌లో చర్చించాలి

-ఎంపి పోరిక బలరాంనాయక్

## విద్యార్థులు ఆలోచనా పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

*జనగామ టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త :* ప్రతీ విద్యార్థికి ఆలోచనా పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని, అలాగే వైజ్ఞానిక ప్రదర్శన శాస్త్రీయ జ్ఞానా న్ని పెంపొందిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. జనగామ జిల్లకేంద్రంలోని నెహ్రూ పార్కు సమీపంలోగల సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశా లలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాల విద్యా వైజ్ఞా నిక ప్రదర్శన ముగింపు వేడుకలకు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హా జరయ్యారు.

- వైజ్ఞానిక ప్రదర్శన శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



16వ పేజీలో...

## అంకిత భావంతో నిజాయితీగా ప్రజలకు సేవలందించాలి

16వ పేజీలో...

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



# గ్రామాల్లో ఎన్నికల హడావుడి

(మొదటి పేజీ తరువాయి..)

నిమగ్నమయ్యారు. ఇది ఇలా ఉండగా గ్రామపంచాయతీలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు ముద్రించేందుకు ప్రింటింగ్ ప్రెస్ ల ఎంపిక ప్రారంభమైంది. గతంలో బ్యాలెట్ పేపర్లు ముద్రించిన అనుభవం ఉన్న అర్హులైన ప్రింటింగ్ ప్రెస్‌ల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సమాచారం. ప్రింటింగ్ ప్రెస్ ఎంపిక ప్రక్రియను పూర్తి చేసే పనిలో అధికారులు ఉన్నారు. బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయి. ఓటర్లజాబితా విడుదల చేశారు. ఈనెల 17న పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల చేయనున్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ చేసే కార్యక్రమానికి చర్యలు చేపట్టారు. గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యులకు పోటీ చేసే నాయకులు ఇప్పటినుంచే ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. వివిధ శుభకార్యాలతో పాటు అశుభ కార్యాలకు సైతం పిలవగానే హాజరవుతున్నారు. ఎవరైనా ప్రమాదాలకు గురైతే ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తు న్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. ఎవరిని తీసివేయకుండా తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. గ్రామాల్లో ప్రతి ఓటు కూడా అత్యంత కీలకమైనందున ఏ ఒక్క ఓటర్ ని కూడా దూరం చేసుకోకుండా వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. అందుకు అనుగుణంగానే అధికార యంత్రాంగము ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమైంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరగనున్నాయి. దేశాభి వృద్ధికి పట్టు గోమ్మలు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎంతో ప్రాధాన్యత చోటుచేసుకుంది.

వచ్చే జనవరి 10 తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందని వివిధ రాజకీయ పక్షాల నాయ కులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగానే రాజకీయంగా పావులు కదుపుతూ ఎన్నికల్లో అధిపత్యాన్ని చాటుకునేందుకు ఇప్పటినుంచి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు.

## తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ తల్లి వద్దు

*బచ్చన్నపేట, డిసెంబరు10 ప్రభాతవార్త :*



తెలంగాణ తల్లిని కాంగ్రెస్‌పార్టీ తల్లిగా మార్చారని, తెలంగాణ తల్లి విగ్రహ ముద్దు అని బీఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండలపార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌ది పాలనకాదని పీడలా ఉందన్నారు. రైతులకు రుణమాఫీ సగమే, పేదలకు ఇండ్లు కూలగొట్టారని, రైతు బందు ఎత్తేశారని, రైతుబీమా పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిటన మాయంచేశారని, అమ్మఒడిని ఆగంచేశారని, నిరుద్యోగుల ఉసురుపోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కితిరి హామీల అమలు అడిగి ఆడబిడ్డల ఆశలను అవమాన పరిచారని, అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా తెలంగాణ అమ్మనే మారిస్తిరి మీరు చిత్రను చెరిపేస్తాం అన్న భ్రమలోఉన్నారని అన్నారు. తెలంగాణప్రజలను మారుస్తాం అనుకుంటే పొరపాటని, తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, ఇంకా నాలుగేళ్ల కాలంబు రాగానే పైన రీతిలో బుద్ధిచెప్పడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, దూడల కనకయ్య, మహేందర్‌రెడ్డి, గంధమల్ల నరేందర్, అజీమ్, గోపిరెడ్డి, కార్ణల వేణు, ముసిని రాజ్‌గౌడ్, జావిద్, కైసర్, పలువురు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా సామాజిక కార్యక ర్తకర్నె రవి

*పినపాక ప్రభాత వార్త డిసెంబర్ 10.*

మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామనికి చెందిన రైతులకు సంబందించిన భూమిని ప్రభుత్వ నవోదయ పాఠశాల నిర్మాణం పేరుతో బాధిత రైతులకు ఎటువంటి న్యాయం చేయకుండా 126.07 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక తహశీల్దార్ కార్యాలయం హెచ్చరిక బోర్డులు పెట్టిన విషయం పాఠకులకు తెలిసినదే. ఈ నేపథ్యంలో గత నాలుగు రోజులుగా రైతులు చేస్తున్న పోరాటాన్ని చూసి చలించిన మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త,లాయర్ కర్నె రవి మంగళవారం గోపాలరావుపేట గ్రామాన్ని సందర్శించి రైతుల బాధలు తెలుసుకొని అండగా ఉంటానని తెలిపారు.

## చరిత్రను మార్చాలనుకునేంది మూర్ఖులే

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 10 ప్రభాతవార్త :*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాలరాసేలా కాంగ్రెస్ ప్రభుత్వం అతిపెద్దకుట్ర పన్నిందని, అందుకు తార్కాణమే బతుకమ్మను తెలంగాణ తల్లినుంచి వేరుచేయడం అని బీఆర్ఎస్వి కేయూ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్ అన్నారు. కాంగ్రెస్‌పార్టీ తమ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిని సందర్భంగా తెలంగాణ సచివాలయ ఆవరణలో కాంగ్రెస్ తల్లి విగ్రహం మాదిరిగా తెలంగాణ తల్లిని ఆవిష్కరించి అపచారం చేసిందని అందుకు పరిహారంగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు క్యాంపస్ మొదటిగేటు వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి విద్యార్థి నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం రాష్ట్ర విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు డా.పాలమాకుల కొమురయ్య, యూనివర్శిటీ బీఆర్ఎస్వీ ప్రెసిడెంట్ బైరపాక ప్రశాంత్, జిల్లా కోఆర్డినేటర్ డా.అరూరి రంజిత్ మాట్లాడారు. కార్యక్రమంలో యూనివర్శిటీ బీఆర్ఎస్వీ నాయకులు పిన్నింటి విజయ్‌కుమార్, రత్నం, అశోక్, రోహిత్, విష్ణు, కాంక్షిత్, రాకేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 10 ప్రభాతవార్త :*




ఏబీవీపీ కేయూ శాఖ ఆధ్వర్యంలో యూనివర్శిటీ క్యాంటిన్ వద్ద ఏబీవీపీ రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు మాచర్ల రాంబాబు మాట్లాడుతూ ఏబీవీపీ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్‌ఆర్గనైజేషన్ అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం సాధ్యం అనే ఉద్దేవంతో పనిచేస్తున్న విద్యార్థిసంఘం ఏబీవీపీ అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషిచేస్తున్న ఏకైకా స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ అన్నారు. విద్యారినత మిత్రులందరూ సిద్దిపేటలో ఈనెల 23, 24, 25తేదీల్లోజరగబోతున్న 43వ రాష్ట్ర మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్శిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, రాష్ట్రనాయకులు అంబాల కిరణ్, గట్టు ప్రశాంత్ సాయికుమార్, రాజ్‌కుమార్, అఖిల్, ఉదయ్, మల్లేశ్, శివ పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన డీసీపీ

*తరిగొప్పుల, డిసెంబరు10 ప్రభాతవార్త :*



ప్రజల రక్షణే ధ్యేయంగా విధి నిర్వహణలో పోలీసులు ముందుండాలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిబ్బంది పనితీరు వారి సమస్యలపై ఆరాతీశారు. పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను పరిష్కరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, యువత మత్తుకు బానిసై చెడు అలవాట్లకు లోనవుతున్నారని, గుట్కా, గంజాయి తదితర మత్తుపదార్థాలపై ఉక్కుపాదం మోపాలని ఎస్ఐ శ్రీదేవికి ఆదేశించారు. పోలీసులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా నడుచుకోవాలని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, సీఐ అబ్బయ్య, ఏఎస్ఐ రాజయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డి

*రఘునాథపల్లి, డిసెంబరు10 ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమ ద్రోహి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్ అన్నారు. నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహానికి నిరసనగా మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డి తన మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చినా తన ప్రవర్తన మారడం లేదని మరడంలేదన్నారు. నాడు సోనియాగాంధీని బలిదేవత అని నేడు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు చేయడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంలోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీస్తూ మహిళలను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మా ప్రభుత్వం అనడం వారి సిగ్గుచేటు తనానికి నిదర్శనం అన్నారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అతడి ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ ఎం.విజయ్, మండల నాయకులు బొంగు ఐలయ్య, కావటి రాజయ్య, కొర్ర రాజేందర్, గడ్డం పరశురాములు, కావటి యాదగిరి, జి.మధు, జోగుశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ తో స్ట్రక్చర్ సమావేశం

*కోల్ బెల్ట్, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

జీఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి గారి అధ్యక్షతన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులతో స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించి వివిధ రకాలైన సమస్యలను ప్రస్తావించడం జరిగింది. వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని జీఎం గారు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, ఏజీఎం జ్యోతి, ఓసిపి టు ప్రాజెక్టు అధికారి వెంకట రామ రెడ్డి, ఏజీఎం రామకృష్ణ రెడ్డి, డాక్టర్ పద్మజ, డీజీఎం సివిల్ రవి కుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఇతర అధికారులు, ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ పాల్గొన్నారు.

## నేడే అయ్యప్పస్వామి మహాపడిపూజ

### - సీఐ దేవేందర్‌రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం

*జనగామ కల్చరల్, డిసెంబరు10 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని పాతబీటు బజారులోని శ్రీరామనవమి వేదికలో ఈనెల 11న (బుధవారం) శరణం శబరీశా భక్తబృందం జనగామ వారి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడిపూజ ఉందని గురుస్వామి నల్లనాగుల శ్రీనివాస్ మంగళవారం తెలియచేశారు. ఈనెల 11న బుధవారం సాయంత్రం 6.15గంటలకు నిర్వహించే అయ్యప్పస్వామి మహాపడిపూజ శబరిమల మాజీ మేల్‌శాంతి బ్రహ్మశ్రీ పరమేశ్వరన్ నంబూద్రిచే నిర్వహించనున్నట్లు, అలాగే కళామామని, హరివరాసనం అవార్డు గ్రహీత శ్రీ వీరమణిరాజు భక్తిగాన గంధర్వ అభిషేక్‌రాజు భజన కార్యక్రమాలు నిర్వర్తించడానికి పాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా జనగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.దేవేందర్‌రెడ్డిని పడిపూజకు రావాల్సిందిగా కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించినట్లు తెలియచేశారు. కార్యక్రమం శరణం శబరీశా భక్త బృందం ఏ.కె.శేఖర్ గురుస్వామి, పరకాల శ్రీనివాస్ గురుస్వామి, గుర్రాల బాలరాజు గురుస్వామి, కుసుమ మధు గురుస్వామి, కారంపొడి సత్యనారాయణ స్వామి, సిహెచ్.మాధవ్ గురుస్వామి, కాముని ప్రసాద్ గురుస్వామి, వలబోజు శ్రీనివాస్ గురు స్వామి, ఉపేందర్‌లచే నిర్వహించే అయ్యప్పపడిపూజకు స్వాములు, భక్తులు అందరు పాల్గొనాలని తెలిపారు.

## వరి పొలంలో మహిళకు నిప్పు అంటుకొని తీవ్ర గాయాలు

### మెరుగైన చిత్స కోసం ములుగు ఆసుపత్రికి తరలింపు

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాతవార్త**

యాసంగి పంట వేసుకునే సమయం కావడంతో రైతులు త్వరిత గతిన కోతలు కోయడం జరుగుతోంది. ఈ క్రమంలో బర్లగూడెం గ్రామానికి చెందిన చిచ్చడి కళావతి (55) మంగళవారం తన పొలంలో ఉన్న వరి గడ్డిని కాల్చుడానికి నిప్పు పెట్టడం జరిగింది. తమ పొలానికి ఆనుకోని మరొక రైతు పొలం ఉంది. అందులో సదరు రైతు వరి కోసి తన



పొలంలోనే ప్లాస్టిక్ బరకంలో పోసి కనబడకుండా గడ్డి పై నుండి వేశారు. ఇది గమనించని మహిళా రైతు కళావతి తన పొలంలో నిప్పు పెట్టింది. నిప్పు మండుకుంటూ ప్రక్కనే ఉన్న వేరొక రైతు పొలానికి పాకి వరి దాన్యానికి అంటుకున్నది. ఇది గమనించిన కళావతి దాన్యానికి అంటుకున్న మంటను ఆర్పే క్రమంలో ప్లాస్టిక్ బరకానికి ఉన్న మంట కళావతికి అంటుకున్నది. దీనితో కళావతి శరీరంతో పాటు పొట్ట భాగం తీవ్రంగా కాలిపోయింది. ప్రాథమిక చికిత్స కోసం సమీపంలో ని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి 108 సహాయంతో తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# గ్రామీణ క్రీడలతో నైపుణ్య ప్రదర్శన

నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలతో క్రీడాకారులు తమ నైపుణ్యతను ప్రదర్శించుకోవడానికి అవకాశం ఉంటుందని మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణ శివారు స్టేడియంలో క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులు తమ నైపుణ్యతను ప్రదర్శించుకోవాలని



ఇందుకోసం ఎక్కడ క్రీడోత్సవాలు నిర్వహించిన పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా శారీర దారుద్యానికి సైతం క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. క్రీడాకారులు నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంఇవో కొర్ర సారయ్య, మున్సిపల్ కౌన్సిలర్ జుర్రు రాజు, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ శానీటరి అధికారి నాగరాజు, పీఈటీలు పాల్గొన్నారు.

## నూతన వంగడాలతో వ్యవసాయ సాగుచేస్తే మెలైన పంటలు

### -కూరగాయాలు సాగు చేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూరగాయల సాగు సస్యరక్షణ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. రేకంపల్లి శివాజీ నగర్ గ్రామాలలో మిర్చి, మొక్కజొన్న, బంతి తోటను పరిశీలించారు. కాగా ముద్దునూరు గ్రామంలో కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. మొక్కజొన్నలో



కత్తెర పురుగు నివారణకు ఏయామ మెక్టిన్ బెంజో యెట్ 0.4 గ్రాముల ఒక లీటర్ సిఫారస్ చేయడం జరిగిందన్నారు. రైతులు పూలతోటలను సాగుచేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవి, ఏఈవోలు వైజయంతి, హన్మంతు, విజయ్, రాజేష్, రైతులు మోహన్, ఐలయ్య, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు



దుగ్గొండి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. ముందుగా ద్విచక్ర వాహనదారుల ఆర్సి పుస్తకం, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. వాహన దారుడికి తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. వయసు నిండని పిల్లలు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై రాజేందర్, పోలీసులు రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాలలో పండ్లు పంపిణి

నెక్కొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఎన్వవర్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ఎన్‌హెచ్‌ఆర్‌సిడబ్ల్యూఈవో చైర్మన్ మహమ్మద్ మైనుద్దీన్ ఆదేశాల మేరకు 200 మంది విద్యార్థులకు ఎన్‌హెచ్‌ఆర్‌సిడబ్ల్యూఈవో నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బొమ్మెర యాదాత్రి, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జనరల్ సెక్రటరి నర్మెట్ట యాదగిరి ఆధ్వర్యంలో పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఈసీ నెంబర్ కడుదూరి హైమ, ఎన్‌హెచ్‌ఆర్‌సి వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మొగసాని శంకర్, తడుగుల రాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఏటీపీ ప్రతిభ, భవాని, నాగమణి, రజిత, సుమలత, సంధ్య, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు దేహదారుడ్యాన్ని పెంచుతాయి

### -ఎంఈవో అనితాదేవి

మరిపెడ,డిసెంబర్10,ప్రభాతవార్త:



క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహధారుడ్యాన్ని పెంచుతాయని మండల ఎంఈవో అనితాదేవి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జెడ్పిహెచ్‌స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతరాము ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమే అన్నారు. ఓడిన వారు గెలుపు కోసం నిరంతరం కృషిచేస్తూనే ఉండాలన్నారు. క్రీడలతో స్నేహబావం పెంపొందుతుందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి, ఎంపిడివో విజయ, ఉపాద్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల అరెస్ట్ హేయమైన చర్య

కురవి,డిసెంబర్10,ప్రభాతవార్త:

ఆశా వర్కర్ల అక్రమ అరెస్ట్ హేయమైన చర్య అని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు అన్నారు. మంగళవారం సిఐటియు నాయకులు ఛలో హైద్రాబాద్ పిలుపునిచ్చిన నేపథ్యంలో వారిని కురవి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుండి అనేక సేవలందిస్తున్న ఆశావర్కర్లకు గుర్తింపు లేకుండా కనీస వేతనం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. తమ హక్కులకై నిరసనలు చేపట్టగా వారిని అరెస్ట్ చేయడం సరైంది కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆశా వర్కర్లకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పటికి మద్ధతు ఉంటుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, మురళి, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లబెల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

నేడు ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మండలంలోని మేడపల్లి మూడుచెక్కలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని ప్రత్యేక మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్తు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ హరిబాబు పేర్కొన్నారు. ఈ విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం మూడు చెక్కలపల్లి మేడపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## జయముఖిలో ఏఐ అప్లికేషన్‌పై అన్లైన్ వర్క్ షాప్

చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త

నర్సంపేట జయముఖీ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఏఈఐసిటిఈ అటల్ ఈఈఈ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు నూతన ఆవిష్కరణ అయినా ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ అప్లికేషన్ ఇన్ రైనబుల్ ఎనర్జీ సోర్స్ పై వారం రోజులు జరిగే ఆన్లైన్ వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభం అయ్యింది. మొదటి రోజున ముఖ్య అతిథి వూసాంగ్ విశ్వవిద్యాలయం, రిపబ్లిక్ ఆఫ్ కొరియాకు చెందిన డాక్టర్ సురేందర్ రెడ్డి సల్కుటి మాట్లాడుతూ రేనేబుల్ ఎనర్జి సోర్సెస్ ఏ విధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ మిషన్ లర్నింగ్ ఉపయోగపడుతుందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే ఎస్ఆర్ యూనివర్శిటీ డీన్ అండ్ ప్రొఫెసర్ టీమ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆప్టిమైజేషన్ ఆఫ్ వెయిండ్ టరబినెస్ యుసింగ్ మెషిన్ లెర్నింగ్ పై అధ్యాపకులు క్లుప్తంగ వివరించారు. సుమారు 140 అధ్యాపకులు వివిధ కళాశాలల నుండి పాల్గొన్నారని ప్రోగ్రాం కోఆర్డినేటర్ గొట్టిముక్కుల అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జయముఖి కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వి.జానకి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు, డీన్ అకడామిక్ హమీద్ పాషా, సియస్ఈ హెడ్ డాక్టర్ జోసెమేరి, దాటాసైన్స్ హెడ్ డాక్టర్ గౌతమి, సియస్ఎమ్ ప్రొఫెసర్ వరుణ్, డాక్టర్ జవహర్, కన్వీనర్ జి.అనిల్, కో కన్వీనర్ రాజు, పున్నం చందర్, విష్ణు, టిపిఓ శ్రీరామ్, కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మెపా రాష్ట్ర కమిటి

నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని రాజపల్లె గ్రామంలో కొద్ది రోజుల క్రితం వృద్ధాప్య రిత్యా 103 సంవత్సరాల వయసు గల భూస కట్టమ్మ మరణించగా విషయం తెలుసుకున్న మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ నాయకులు నివాళ్లర్పించారు. ఆమె మృతిపట్ల ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామక్రిష్ణ, ముదిరాజ్ దండు చిరంజీవి, మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్‌లతో పాటు రాజపల్లె ముదిరాజ్ కుల పెద్దలు కట్టమ్మ, కొడుకు బుస మల్లయ్య, కుమార్తెలు- సాంబలక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం

నల్లబెల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని రుద్రగూడెం కాకతీయ బ్రిటియంట్ హైస్కూల్‌లో సీఎం కప్ పోటీలను మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్ మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీలు కబడ్డీ, వాలీబాల్, కోకో, అథ్లెటిక్స్ పోటీలలు నిర్వహించగా వివిధ గ్రామాల క్రీడాకారులు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను మంగళవారం నుండి శుక్రవారం(డిసెంబర్ 10- డిసెంబర్ 13) వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, తహసీల్దార్, ఎంపివో, ఏఎస్‌వో, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు, కాకతీయ బ్రిటియంట్ స్టార్ పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.


NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017,(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

SHORT E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING

Short E-Tenders are invited "FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR PROCESSING, PACKING & STORAGE OF VARIOUS SEEDS PRODUCED DURING THE KHARIF-24 ON RATE CONTRACT BASIS. The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is 16.12.2024 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M. The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.
No. Engg 2(01)/Kh-24 /NSC: HYD/24-25 (Gajanand Singh)
DATED: 10.12.2024 REGIONAL MANAGER




# సంక్షేమం కోసం నిర్వహించే సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

దివ్యాంగులు, వయోవృద్ధుల సైంక్షేమం కోసం నిర్వహించే ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి సంక్షేమ అధికారి చిన్నయ్య మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఆశ్రమాలు, సంస్థలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమచట్టం 2016ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం ఈనెల 30వ తేదీ లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 155326, 14567 టోల్ ఫ్రీ నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

# మండల స్థాయి సిఎం కప్ క్రీడలు ప్రారంభం

*కాటారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, కళశాల ఆవరణలో మండల స్థాయి సిఎం కప్-2024 క్రీడలను కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, తహశీల్దార్ ఆర్.నాగరాజు, ఎస్సై మ్యాక అభినవ్, మండల విద్యాధికారి, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామితో పాటు తదితరులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పీడి, పీఈటిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీకే ఓసీపీ 2లో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం

*కోల్ బెల్ట్, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసిటు లో మంగళవారం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించారు. కంపెనీ యొక్క స్థితి గతులు, ఉత్పతి ఉత్పదకాలు మరియు మిషనరీ, సంక్షేమ పథకాలు, కాస్ట్ ప్రొడక్షన్ గురించి వివరించడం జరిగింది. అలాగే ఉద్యోగుల నుండి వారి యొక్క సూచనలు, సలహాలను తీసుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి కూడా అంకిత భావం తో పని చేసి కంపెనీ యొక్క కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ తగ్గించి తద్వారా కంపెనీని లాభాల బాటలో నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర , ఏజీఎం జ్యోతి , ఏటీకే ఓసి2 ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ.వెంకటరామ రెడ్డి , ఏజీఎం రామ కృష్ణా రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ కిష్టయ్య , పర్సనల్ మేనేజర్ శ్రీ. కావూరి మారుతి , గని మేనేజర్ కృష్ణ ప్రసాద్ గారు ఫైనాన్స్ డిపార్మెంట్ గణేష్ , సేఫ్టీ ఆఫీసర్ నజీర్, షిఫ్ట్ అండర్ మేనేజర్లు , ఇంజనీర్స్ , గని సంక్షేమ అధికారి ప్రశాంత్ , మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. అదేవిదంగా ఈ కార్యక్రమం ను ఉద్దేశిస్తూ ఇదే స్ఫూర్తి తో పని చేసి కంపెనీ నిర్దేశించిన టార్గెట్ లు రీచ్ కావాలి అని ఏరియా జిఎం సూచించారు. మరియు కేటీకే ఓసి 2 లో కొత్తగా ఏర్పాటు చేసిన వ్యూ పాయింట్ ను ప్రారంభించారు.

# ఈవీఎం గోడౌన్ భద్రతకు ఎల్లప్పుడూ పటిష్ట నిఘా ఉంచాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఈవీఎం గోడౌన్ భద్రతకు ఎల్లప్పుడూ పటిష్ట నిఘా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ జిల్లాకేంద్రంలోని ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు. తనికీ సమయంలో గోడౌన్‌లోని సీసీ కెమెరాలు మరియు భద్రతా పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ అనంతరం లాక్ బుక్‌లో సంతకం చేసి, అన్ని రికార్డులను పరిశీలించారు. ప్రత్యేకంగా, సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, గోడౌన్ భద్రతను మరింత బలపరచాలన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ అబ్బాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు గోదాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూస్వాములే ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేశారు

**భూములను కాపాడాలని ఆర్డిఓకి ఫిర్యాదు.**

*చిట్యాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*



మండలంలోని రామచంద్రాపురం గ్రామ శివారు లోని సర్వే నవంబర్ 206 నీ ప్రభుత్వ భూమిని , భూస్వాములే అన్యక్రాంతం చేశారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపిస్తూ మంగళవారం ఆర్డిఓ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులోని 206 సర్వే నంబర్ లో సుమారు 10 ఎకరాల భూమి అదే గ్రామానికి చెందిన భూస్వామి ఆక్రమించుకొని జామాయిల్, ఆయిల్ ఫామ్ చెట్లను నాటినట్టు చెప్పారు. అన్యక్రాంతమైన ప్రభుత్వ భూమిని రక్షించి, నిరుపేదలైన దళితులకు పంపిణీ చేయాలని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

**ఎంపీడీవో జయశ్రీ**

*చిట్యాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త :*



క్రీడాకారు లు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ హేమ అన్నారు. మండల కేంద్రంలో హై స్కూల్ ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీవో, క్రీడల కన్వీనర్ జయశ్రీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అథ్లెటిక్స్ జూనియర్, సబ్ జూనియర్ విభాగాలలో, యోగాతో కలిపి 18 కేటగిరిలో పోటీలు ఉంటాయని తెలిపారు. క్రీడాకారు లు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ కో డెపాక రఘుపతి, క్రీడల సమన్వయకర్త, ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తి, ఎస్ జి ఎఫ్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వరూప రాణి, ఫిజికల్ డైరెక్టర్లు బండి ప్రసాద్, నూక లింగయ్య, ఉపాధ్యాయులు బొమ్మ రాజమోళి, కూచనపల్లి శ్రీనివాస్, బండారి సదయ్య, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆశ వర్కల్లా అరెస్ట్ సొంత పూచ్చికత్తుపై విడుదల

*ప్రభాతవార్త,రేగొండ.*

ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సాయంత్రం సొంత పుచ్చికతపై విడుదల చేశారు. వివరాల్లోకి వెళ్తే ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జరిగిన అసెంబ్లీ ముట్టడిలో భాగంగా ఆశా వర్కర్లను మంగళవారం మండల వ్యాప్తంగా రేగొండ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ మండల నాయకురాలు లీలావతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా 18 వేల రూపాయల కనీస వేతనం మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ముట్టడిలో ఆశ వర్కర్లు చేస్తున్న తమ న్యాయమైన కోరికలను నెరవేర్చపోవడం బాధాకరమని అన్నారు. ఆశ వర్కర్లు మైస రజిత, ఎండి హసీనా, సాధన పెళ్లి స్వప్న, దోపతి ఇందిరా, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు

*భూపాలపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



కాంగ్రెస్ తల్లి వద్దు... తెలంగాణ తల్లి ముద్దు అంటూ నిరసనలు వ్యక్తం చేసిన టిఆర్ఎస్ నాయకులు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాడి, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కెసిఆర్ గారి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించాలి, ఎటువంటి ప్రాజెక్ట్స్ వస్తే రైతులకు, ప్రజలకి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందివ్వగలం అనే ఒక్క విజన్ తో తన మార్క్ పరిపాలన అందించారని అన్నారు, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎక్కడ కేసిఆర్ ఆనవాలు తెలంగాణ రాష్ట్రంలో ఉంటాయో,ఎక్కడ ప్రజలకు కేసీఆర్ గుర్తుకు వస్తాడో అంటూ ఇచ్చిన హామీలను, చేయాల్సిన అభివృద్ధి పనులను వదిలి పెట్టి కేసిఆర్ కుటుంబ నామ జపం చేస్తూ, ప్రజల పక్షాన కొట్లాడుతున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పై కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు చేస్తూ కక్షయ పూరిత రాజకీయాలు చేస్తుంది తప్ప ప్రజల కొరకు ఇచ్చిన హామీలను, ప్రభుత్వ విధి విధానాలను తుంగలో తొక్కి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాదు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా వ్యవహారిస్తున్నారు అని అన్నారు. నేడు ఏకంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి రాక్షస ఆనందం పొందుతున్నాడని, తన పదవి కాపాడటం కోసం రేపు తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ రాష్ట్రంగా మారుస్తాడేమో అంటూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ తల్లి వద్దు, తెలంగాణ తల్లి ముద్దు అంటూ భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారి ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సిగ్గం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్స్, పార్టీ నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కేటీకే 5వ గని ఆవరణలో రక్షణ పక్షోత్సవాలు

*కోల్ బెల్ట్, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

55 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు 2024 సందర్భంగా కేటికే5 ఇంక్లైయిన్ గని కి విచ్చేసిన తనిఖీ బృందానికి సార్నధ్య వహించిన కట్ట శ్రీధర్ , ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి మరియూ టీమ్ మెంబర్స్ శ్రీ రాధా కృష్ణ, ఉజ్వల్ బందోపాధ్యాయ, ఆర్. దామోధర్, మధుకర్, కేటికే 1 గ్రూప్ ఏజెంట్ శ్రీ.వెంకటరమణ, గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ మరియూ కార్మికులు ఘనం గా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో కట్ట శ్రీధర్ గారు మాట్లాడుతూ ఆర్థిక క్రమ శిక్షణ వలే ప్రతి ఒక్కరూ రక్షణ క్రమ శిక్షణ ను మదిలో , గని లో , పని లో పాటిస్తే కంపెనీ లక్ష్యం ఐనా అవర్ ఏయిమ్ జీరో హార్మ్ ను సాదించ వచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గని సేఫ్టీ ఆఫీసర్ మాథ్యూస్ జాన్సన్ , వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ గని అధికారులు, మరియు ఏఐటిశయూసి, ఐఎన్టియూసి యూనియన్ నాయకులు, గని ఉద్యోగిని, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ దోకా సర్కార్

### -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

*పర్వతగిరి, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ దోకా సర్కార్ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మంగళవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఐఓబి,పిఎన్‌బి,డిసిసిబి బ్యాంక్‌లకు మాజీ మంత్రి ఎర్రబెల్లి స్వయానా వెళ్లి తమ శాఖ రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఏవోబి పరిధిలో రైతులు 450 మంది రైతులు పెండింగ్‌లో ఉండగా కేవలం 22మందికి మాత్రమే క్లియరెన్స్ వచ్చింది అని బ్యాంకు సిబ్బంది తెలిపారు.సిఎన్‌బి బ్యాంక్‌లో 456 మంది రైతులకి 356 మందికే మాఫీ అయ్యాయి అని బ్యాంక్ అధికారులు తెలిపారు.డిసిసిబి బ్యాంకులో 4000 రైతులకు 25కోట్లు ఋణం ఉండగా కేవలం 14కోట్లు మాత్రమే మాఫీ అయ్యాయి అని బ్యాంక్ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసగించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని అన్నారు.రైతు బంధుకు రాం..రాం.. చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రైతన్నలకు సూచించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గంటకో



మాట,పూటకో మాట రోజుకో మాట మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో హామీలు ఇచ్చి రైతులను ప్రజలను సబ్బండ వర్గాలను మోసగిస్తున్నాడని అన్నారు.కనీసం అవగాహన లేకుండా ముఖ్యమంత్రి, మంత్రులు తలా తోక లేకుండా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేస్తున్నారని దుయ్యబట్టారు.రాష్ట్రంలో సాగునీరు,తాగునీరు లేకుండా తెలంగాణ రాష్ట్రంను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు.రుణమాఫీ కానీ రైతులకు భారత రాష్ట్ర సమితి పక్షాన అండగా నిలబడుతుందని రైతులకు హామీ ఇచ్చారు.మాజీ మంత్రి వెంట ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు ఉన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడా ఉత్సవాలు

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 10*

క్రీడలతో శారీరక దారుఢ్యం,మానసిక ఆనందం పెంపుతుంది మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు రాయపర్తి మండల కేంద్రంలోని,మండల ప్రజా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో,తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాలల్లో భాగంగా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి,ఈ రోజు సీఎం కప్,మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్ని ప్రారంభించి ఇరిగేషన్ డియి నాగమణి ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ నాయక్ తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఎంఈఓ రంగయ్య ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులల్లో విద్యతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంచలనే లక్ష్యంతో ప్రభుత్వం క్రీడలను నిర్వహిస్తుందని, క్రీడాకారులకు కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు



మానసిక వికాసానికి తోడ్పడతాయని అన్నారు,నేడు ప్రభుత్వ పాఠశాలు కార్పొరేట్ స్థాయి పాఠశాలలతో పోటీ పడగలుగుతున్నాయని,ప్రభుత్వం అనేక సంక్షేమాలను మరికొద్ది రోజులలో ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య,మండల యుత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మండల ముఖ్య నాయకులు:మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, ఎండి ఉస్మాన్,పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్,చిర్ర శ్రీధర్,ఎస్కే రఫీ,రామ, నాగరాజు,మరియు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె బాటలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) డిసెంబర్ 10 :*

రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్లో సుమారుగా 23,000 మంది ఉద్యోగులు గత 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో పనిచేస్తునా న్రు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేటి నుండి విధులకు హాజరు కాలేమని తేల్చి చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారుగా 2400 పైచిలుకే. అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వం నియమించిన కమిటీలచే ఎన్నుకోబడిన వీరు పీజి సి ఆర్ టి, పీటీఈలు, ఇతర సిబ్బంది అనగా కంప్యూటర్ ఆపరేటర్లు, సహాయకులు, ఆర్ట్స్ మరియు క్రాఫ్ట్ టీచర్లు, అకౌంటెంట్లు, ఏఎన్ఎంలు, వాచ్మెన్ లు, స్వీపర్లు ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాలల్లో వివిధ రకాల సేవలను అందిస్తున్నారు. ఈ ఉద్యోగులంతా సమ్మెలోకి వెళితే విద్యశాఖపై తీవ్ర తీవ్ర ప్రభావం పడనుంది. వీరి ప్రధాన డిమాండ్లు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గతంలో, పి సి సి



అధ్యక్ష హోదాలో, సమగ్ర ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే, రేగ్యులరైజ్ చే స్తామన్న మాటను నిలబెట్టుకోవాలి. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉ ద్యోగులకు మినిమం పే, మరియు మినిమం టైం స్కెల్ తక్షణమే ప్రకటన చేయాలి... సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు, వేతనం తో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవలు తక్షణమే అమలు చేయాలి.

# ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావిణ్య

*ప్రభాతవార్త సుబేదారి :*

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాములలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల( ఈవీఎంలు) భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టర్ ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు భద్రత ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల భద్రత నిర్వహణకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. స్ట్రాంగ్





రూముల భద్రత చర్యలలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. భద్రపరిచిన ఈవీఎంలను గురించిన వివరాలను కలెక్టర్ అడిగి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత చర్యలు పటిష్టంగా ఉండాలని, నిరంతరం సీసీ కెమెరాలు నిఘాలో పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.




## ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

*పర్వతగిరి, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



పర్వతగిరి మోడల్ స్కూల్లో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు మంగళవారం ప్రారంభమయ్యాయని పర్వతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏం.శంకర్ నాయక్ తెలిపారు.మంగళవారం వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలు బాల,బాలికలకు నిర్వహించబడ్డాయని ఈ పోటీల్లో 8 గ్రామ పంచాయతీల నుండి క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు.వాలీబాల్ క్రీడలో బాలికల విభాగంలో పర్వతగిరి గ్రామ పంచాయితీ ప్రథమ స్థానం,సోమారం గ్రామ పంచాయితీ ద్వితీయ స్థానంలో నిలిచాయని తెలిపారు.మిగితా విభాగాలకు బుధవారం క్రీడలు నిర్వహించబడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ప్రత్యేక అధికారిని ఎం.నీరజ, ఎమ్మార్వో ఎం.వెంకటస్వామి, యంఈఓ గాయపు లింగారెడ్డి, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎస్సై బి.ప్రవీణ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, మండల క్రీడ కన్వీనర్ అనిల్ కుమార్, పిఈటిప జిల్లా అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా పరిశీలకులు అనిల్ కుమార్, మండలంలోని వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

### వేలేరు మండలం నుంచి తరలిపోయిన ఎర్రబెల్లి గ్రామం

*వేలేరు డిసెంబర్ 10 ప్రభాతవార్త*

హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామం తిరిగి తన సొంత మండలమైన భీమదేవరపల్లి లో కలిపారు. ప్రస్తుతం ఉన్న వేలేరు మండలంలో వారికి రవాణా సౌకర్యాలు లేక ప్రజలు మండలానికి వెళ్లాలంటే వ్యయప్రాసలతో కూడుకొని ప్రత్యేక వాహనాలలో వెళ్ళవలసి వచ్చేది అందుకుగాను ఎర్రబెల్లి గ్రామ ప్రజలు వారి అవసరాల నిమిత్తం రవాణా సౌకర్యం కలిగిన భీమదేవరపల్లి మండలానికి మార్చాలని ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కోరడం జరిగింది ఆ గ్రామపంచాయతీని భీమదేవరపల్లి మండలం లో కలపడం జరిగింది ఇదే కాకుండా ఇంకా రెండు అదనపు గ్రామాలను కూడా భీమదేవరపల్లి మండలం లో కలపడం జరిగింది

## కేంద్ర విమానయన శాఖ మంత్రిని కలిసిన ఎంపీ డా. కడియం కావ్య

*ప్రభాతవార్తా సుబేదారి*



:మామునూరు ఎయిర్పోర్ట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారుకేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు గారిని న్యూఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మా మునూరు ఎయిర్పోర్ట్ పనుల ప్రారంభం గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్ అవసరాల కొరకు రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవలని కోరారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన 863 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం 205 కోట్లతో భూసేకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గారు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఎంపీ కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**రాజకీయ పార్టీలను కోరిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డి పి ఓ దేవ్ రాజ్ లతో కలసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొం దించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 174 గ్రామ పంచాయతీలు, 1556 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 1451 తో పాటు అదనంగా 26 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చుని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐకెపి,సహకార సంఘాల కొనుగోలు కేంద్రాల్లో రైతుల నిలువు దోపిడీ

**హమాలీ ఖర్చుల పేరుతో క్వింటాకు రూ. 50 వసూలు**

**సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి**

**అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రైతు సమాఖ్య రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య**



**ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించి ధాన్యం పండించిన రైతులను ఓవైపు ఐకెపి కేంద్రాలు మరోవైపు రైస్ మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రైతు సమైక్య రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య అన్నారు. ములుగు జిల్లాలోని పలు మండలాలలో కొంతమంది ఐకెపి కేంద్రాల నిర్వాహకులు అలాగే పిఎసిఎస్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల నుండి హమాలీ చార్జీల పేరున క్వింటాలుకు రూపాయలు యాభైలు వసూలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలో లక్షలాది ఎకరాలు వరి ్నపడుతుంది ప్రాజెక్టులు బోరు బావులు క్రింద రైతులు నూటికి ఎనభై శాతం వరే పండిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యము కొనుగోలు కేంద్రాల్లో నిబంధనకు విరుద్ధంగా కొనుగోలు కేంద్రాల నిర్వాకులు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. రవాణా ఎగుమతి దిగుమతి పేరుతో హమాలి ఖర్చుల క్రింద క్వింటాలుకు 50 రూపాయలు వసూలు చేస్తున్నారు. కోట్లాది రూపాయలు రైతులు నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాలు నుండి కాకుండా నేరుగా రైతులు మిల్లు వద్ద దిగుమతి చేసినప్పుడు టాక్టర్ల కిరాయిలు వాపస్ ఇవ్వడం లేదు. మిల్లర్లు కొనుగోలు కేంద్రాలు కుమ్మక్కై కోట్లాది రూపాయలు దిగమింగుతూ ఉన్నారు. వీరిపై రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు విచారణ చేసి రైతుల సొమ్ము తిరిగి ఇప్పించాలని అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ రైతు సమాఖ్య రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య డిమాండ్ చేస్తూ ప్రశ్నిస్తూ ఉన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు 60 శాతం దిగుమతి అయింది. మిల్లుల వద్ద ఇంకా 40 దిగుమతి కావాల్సి ఉన్నది. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు సహకార సంఘం అధికారులు రైతుల తరఫున పనిచేయాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రైతుల తరఫున పని చేయవలసిన అధికారులు ఇప్పటికైనా విచారణ చేసి దిగుమతి అయిన రైతుల అకౌంట్లో చార్జీలో కింద వసూలు చేసిన సొమ్ము రికవరీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. చేయని యెడల రైతుల తరఫున పోరాటాలు చేస్తామని అన్నారు. (గుండెబోయిన చంద్రయ్య పాస్ ఫోటో) రైతులను ఇబ్బంది చేస్తే కలెక్టర్కు ఫిర్యాదు చేయక తప్పదు అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ రైతు సమైక్య రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్ర య్యధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ములుగు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయక తప్పదని రైతు సమైక్య రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు కనీస మర్యాద ఇవ్వకుండా వారితో ఇష్టానికి మాట్లాడుతున్నారని వారికి కావలసిన సకల సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ఉందని ఆయన స్పష్టం చేశారు. రైతులు ట్రాక్టర్లలో ధాన్యం మిల్లర్లకు తీసుకెళ్లి ఇస్తున్న క్రమంలో వారికి ట్రాక్టర్ కిరాయిలు చెల్లించాలని ఆయన అన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

**ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. మంగళవారం గోవిందరావుపేట మండల కార్యదర్శి వర్గ సమావేశం గోపిశెట్టి ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని రైతు భరోసా ఏమైంది అని ఆయన ప్రశ్నించారు. రైతు ధాన్యాన్ని వ్యాపారులు మిల్లర్లు కింటాకి నాలుగు నుంచి ఐదు కిలోలు దోపిడీ చేస్తున్నారని ఈ దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వం ఆర్భాటంగా సంబరాలు చేసుకుంటూ ప్రజలను ప్రక్కదోవ పట్టించడం కోసం ప్రయత్నిస్తుందని విమర్శించారు .దేశంలో నిత్యవసర ధరలు పెరిగి సామాన్యుడు దిన దిన గండంగా బ్రతుకు వెలదీయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం విల్లయతాండవం చేస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలు మిలిటెంట్ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిలా చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు కడారి నాగరాజు, గొంది రాజేష్, కోటే కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన ఎంసిహెఆర్ డీ ఐ టి అధికారులు

**ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** మండలంలోని పాలపేట గ్రామంలో రామప్ప దేవాలయం మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కొరకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ ఏఎస్ఓ, సిసిఎస్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించగా ఆలయ శిల్ప కళా అద్భుతంగా ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎంసి హెచ్ ఆర్ డి ఐ టి అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి. శంకర్, రవి, తదితరులు ఉన్నారు.

# ములుగు వార్త

## ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాము ఏఐటియుసి

*ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*

ఆశా కార్యకర్తలు కనీస వేతనం కావాలనే లక్ష్యంతో ఈ రోజు చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం కోసం బయలు దేరుతున్న ఆశా కార్యకర్తలను అర్థం రాత్రి అక్రమ అరెస్టు చేసి ములుగు పోలీస్ స్టేషన్ నిర్బంధించడం అక్రమం అన్యాయం అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఆశాలు ఇప్పటికే అదనపు డ్యూటీల తోని ఇబ్బందులు పడుతున్నారు ఫిక్స్ డ్ సాలరీ కోసం వారు పోరాడుతుంటే వారి సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్బంధించడం ఏమిటీ అన్నారు గత ప్రభుత్వం మాదిరిగా నే ప్రవర్తించకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆశా కార్యకర్తలను పరామర్శించడం జరిగినది. నాతో పాటుగా బోడ రమేష్ గారు పాల్గొన్నారు.

## మండల సమైక్య ఆధ్వర్యంలో యూనిఫారాలు పంపిణీ

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

గోవిందరావుపేట మండలంలోని మండల సమైక్య ఆధ్వర్యంలో యూనిఫాములను కుట్టిన బడి పిల్లలకు అందజేసినామని మంగళవారం నాడు డిపిఎం గోవింద్ చౌహన్ అన్నారు. ఈ సందర్భంగా గోవింద్ చౌహన్ మాట్లాడుతూ,బీసీ వెల్ఫేర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా మణులు గత రెండ నెలలు నుండి శ్రమించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యూనిఫారాలు కుట్టారని అని వారి శ్రమ మంగళవారం నాడు విద్యార్థులకు అందియడంతో వారి శ్రమ ఫలించింది అని అన్నారు. గోవిందరావుపేట బీసీ బాలికల హాస్టల్ కు ఇవ్వవలసిన 350 యూనిఫామ్ లు బి సి డబ్ల్యూ ఓ శ్రీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేసినామని అలా అందించిన యూనిఫారాలను పిల్లలు తీసుకొని ఎంతో సంతోషించినారని అన్నారు. ఈ కార్యక్రమంలో సరిత వార్డెన్, ఏ పి ఎం నాగేశ్వరరావు, మరియు సర్ఫ్ సీసీలు,ఎంఈఓ దివాకర్, హెడ్మాస్టర్ కుర్ర రఘురాం, మరియు సహా ఉపాధ్యాయుల సమక్షంలో యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం జరిగినది.

## ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టులు

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



గోవిందరావుపేట మండలంమంగళవారం ఆశ వర్కర్ల రాష్ట్ర కమిటీ, అసెంబ్లీ ముట్టడి కి పిలుపునివ్వడంతో మండలం నుండి చలో అసెంబ్లీకి తరలి వెళ్తున్న ఆశ వర్కర్లను పసర పోలీసులు అడ్డుకొని పసర పోలీస్ స్టేషన్ కు తరలించారని ఆశ వర్కర్ల మండల కమిటీ సభ్యురాలు ఏనుగు వాసవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఆశ కార్యకర్తలు కరోనా సమయంలో ప్రజల ప్రాణాల కోసం వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా గ్రామాలలో ప్రతి ఇంటింటికి తిరిగి కరోనా కేసులు గుర్తించామని, కరోనా పేషెంట్లకు అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా ఆశా కార్యకర్తల ప్రస్తుతం వేతనాలు రూ.9 వేలు ఉన్న వేతనాన్ని, ఆశ వర్కర్ల శ్రమకు తగ్గ వేతనం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అధికారం రాగానే రూ.18 వేలు ఇస్తామని ఇవ్వకపోవడం దారుణమని, ఆశా కార్యకర్తలకు ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలనిఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోఏనుగు మాదేవి,సిహెచ్ చంద్రకళ, జి శ్యామల, ఏ సుభద్ర, ఏ కోమల, ఆర్ రమణమ్మ, ఎం రాధిక, స్వాతి, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*
ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, నూతి కృష్ణమూర్తి లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు గాలికి వదిలేశారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు వేసి దీనినే తెలంగాణ తల్లి విగ్రహం అనాలని,లేదంటే జైలుకు పంపుతామని తుగ్లక్ మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పేదలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లులు, మహిళలకు గృహలక్ష్మి రూ. 2500, చదువుకునే యువతిలకు స్కూటీలు, రైతు భరోసా, డబుల్ పెన్షన్లు ఇస్తామని చేసిన వాగ్దానాలకు డబ్బులు లేవు కానీ ఎన్నికల హామీల్లో మూసీ ప్రక్షాళన చేస్తాననికానీ, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తామని కానీ, పేదల ఇళ్ల కూలుస్తామని కానీ, ఏ ఎన్నికల్లోనైనా చెప్పారా హామీలకు డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయని ప్రశ్నించారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను



వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంల సీనియర్ నాయకులు సప్పిడి రాంనర్సయ్య, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నర్సయ్య, కాళ్ల రాకమృష్ణ, ఖలీల్, ఈసం స్వరూప, లొట్టపెట్టల రాజేష్, కాత యాదగిరి, వావిలాల రాంబాబు, వావిలాల ముత్తయ్య, బట్టు రమేష్, చిప్ప నాగరాజు, మందలపల్లి చంద్రం, వావిలాల కిషోర్, దడిగల లక్ష్మణ్, నారా ప్రశాంత్, మాదరి రాంబాబు, పాలకుర్తి విజయ్, తాళ్లపల్లి మోహన్, మెరుగు రఘు, గడ్డం ప్రసాద్, తాళ్లపల్లి కుమార్, ఎండి షఫీ, జాడి హరిబాబు, మామిడి కొమరయ్య, సైరావి బాబా, నరేష్, జూపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మినీ జాతరకు ముందుగానే పారిశుధ్య పనులు

**కలెక్టర్ దివాకర్ ఆదేశాలతో కదిలిన డిపివో బృంధం**

**పారిశుధ్య పనులు చేసేందుకు మేడారానికి 250 మంది రాజమండ్రి కూలీలు**

**జాతర పరిసరాల్లో ఎనిమిది ఏరియాల్లో పనులు**

**హర్షం వ్యక్తం చేస్తున్న జాతర భక్తులు**

**నిధులు మంజూరు కావడంతో ప్రారంభమైన పనులు**

**పనులు పరిశీలించిన పంచాయతీ సెక్రటరీ**

**తాడ్వాయి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** మినీ జాతర సమీపిస్తుండటంతో భక్తులు ఇబ్బందులు పడకుండా చెత్తా చెదారం తొలగిస్తున్నారు బుధ, గురు, ఆదివారాల్లోనే కాకుండా దూర ప్రాంతాల నుండి పొరుగు రాష్ట్రాల భక్తులు, వీఐపిలు విడిధి గృహాల్లో విడిధి చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం దూర దృష్టితో ముందుగానే పంచాయతీరాజ్ శాఖకు నిధులు మంజూరు చేసింది. పనులు చేపట్టేందుకు నిధులు చేసి ఆదేశాలు జారీ చేశారు. మినీ జాతరకు పనులు చేపట్టాలని ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారులు నిర్ణయించారు. మేడారాన్ని సందర్శించి పనులు చేపట్టే ఏరియాలను పరిశీలించారు. జిల్లా అధికారి డిపివో దేవరాజ్ ముందస్తు ( ప్రణాళికలు చేసి కావాల్సిన కూలీలను రాజమండ్రి నుండి పిలిపించారు.

**ఏరియాలవారిగా పనులు :**

జంపన్నవాగు, రెడ్డిగూడెం, కొత్తూరు, కొత్తూరు క్రాస్, చికలకలగుట్ట, గద్దెల సమీపాన ఆర్టీసి వై జంక్షన్, శివరాం సాగర్ ప్రాంతంలో కూలీలతో పారిశుధ్య పనులు చేయిస్తున్నారు. ఒకొక్క టీమ్‌కు 12 మంది కూలీల చొప్పున 8 ఏరియాల్లో పనులు చేస్తున్నారు. చెత్తా, చెదారం లేకుండా ట్రాక్టర్లతో వేరివేస్తున్నారు. జాతర పరిసరాలన్నీ పరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. పంచాయతీ రాజ్ కార్యదర్శి సతీష్ కుమార్ పనులను పరిశీలిస్తున్నారు. పారిశుధ్య పనులు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి,



కారోబార్, గ్రామ పంచాయతీ సిబ్బంది కూలీల వెంట ఉండి పనులు చేయిస్తున్నారు. రోడ్ల వెంబడి బ్లీచింగ్ జల్లించడం, దుర్వాసర రాకుండా పనులు సాగుతున్నాయి. గతంలో కంటే ఈ సారి జరిగే మినీ జాతరకు పనులు పకడ్బంధీగా సాగుతున్నాయి.

**కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు :**

మినీ జాతర సమీపిస్తుండటంతో భక్తుల రద్దీ పెరగడం మూలంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. అన్ని శాఖల కంటే ముందస్తుగా జిల్లా పంచాయతీశాఖ మేడారం వెళ్లాలని పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో డిపివో దేవరాజ్, డిఎల్‌పివోలు, అందులోని సిబ్బంది మేడారంపై దృష్టి పె ట్టినట్లు తెలిసింది. పనులు చే పట్టేందుకు రాజమండ్రి నుండి వచ్చిన కూలీలతో ఏరియాల వారిగా చెత్తా చాదారాన్ని వేరేస్తున్నారు. ట్రాక్టర్లతో చెత్తను తరలించి ఊరి బయట డంపింగ్ చేసి తగలబెడుతున్నారు.పారిశుధ్య పనులు హడావిడిగా ప్రారంభం కావడంతో అప్పుడే మినీ జాతర ప్రారంభం అయిందా అనే విధంగా పనులు చేస్తున్నారు. దీంతో జాతరకు వచ్చిన భక్తులు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా వుంటారు. జిల్లా కలెక్టర్ ఈ లక్ష్యంతో ముందస్తుగా పారిశుధ్య పనులు చేయిస్తున్నారు.

# మండల కేంద్రంలో ముమ్మరంగా ఆటలపోటీలు

**సిఎం కప్ కోసం పోటీ పడిన 8 పాఠశాల టీమ్‌లు**

**మండల ప్రత్యేక అధికారి రేగా కేశవరావు పర్యవేక్షనలో క్రీడలు**

**ఎంపిడివో అధ్యక్షతన రెండురోజుల పాటు ఆటల పోటీలు**

**ముఖ్య అతిధిగా హాజరై క్రీడలను ప్రారంభించిన ఎస్ఐ**

*తాడ్వాయి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*
మండల కేంద్రంలో ముమ్మరంగా ఆటల పోటీలు సాగుతున్నాయి. గ్రామ స్థాయిలో జరిగిన సీఎం కప్ ఆటల పోటీలు మండల స్థాయికి చేరుకున్నాయి. మండల పరిధిలోని కాటాపురం, భీరెల్లి,తాడ్వాయి, ఆశ్రమ స్కూల్, మేడారం, కొడిసెల, ఊరట్టం, కాల్వపల్లి, నార్లాపురం పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరైనారు. మండలం పరిధిలోని ఇందిరా నగర్ హైస్కూల్ ప్రక్కనే గల క్రీడా మైదానంలో సిఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నారు. మండల ప్రత్యేక అధికారి రేగా కేశవరావు పర్యవేక్షణలో ఈ క్రీడలు జరుగుతున్నాయి. 10,11,12 తేదీల్లో ముమ్మరంగా సాగుతాయి. ఐటిడిఎ కోచ్ ఆదినారాయణ పర్యవేక్షణలో క్రీడలు నడుస్తున్నాయి. వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయాయ ఉపాధ్యాయులు, ఈ క్రీడలను నిర్వహిస్తున్నారు. వాలీబాల్, కబడ్డి, ఖోఖో... షార్ట్‌ఫుట్ క్రీడలను నిర్వహించి సోమవారం గెలుపొందిన టీమ్‌లను అబ్జర్వేషన్‌లో పెడతారు. రెండవ విభాగంలో పోటీ పడిన విద్యార్థులు మొదటి విభాగంలో గెలుపొందిన విద్యార్దులతో రెండవ రోజు పోటీలను నిర్వహిస్తారు. మూడవ రోజున ఫైనల్‌కు చేరుకుంటాయి. 4 క్రీడల్లో గెలుపొందిన టీమ్‌లకు జాబితాను వెల్లడిస్తారు. అదే రోజు సాయంత్రం గెలుపొందిన విజతేలకు ముఖ్య అతిధిగా హాజరైన అధికారిచే సిఎం కప్‌ను బహుమతిగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమునా వాణి, సూపరింటెండెంట్ మరియు వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు గడ్డం సత్యనారాయణ, పి. విజయ్, రామ్‌చందర్, పున్నం చందర్, పీఈటీలు హాజరైనారు. తాడ్వాయి గ్రామ పంచాయతీ క్రీడలకు సేవలందించారు. అంతే కాకుండా హెల్త్ అసిస్టెంట్ నాయక్ క్రీడల్లో గాయపడిన క్రీడా కారులకు వైద్యం అందించారు.



# ఏటూరునాగారం వార్త

## మండల కేంద్రంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం

*గోవిందరావుపేట ప్రభాతవార్త*
గోవిందరావుపేట మండల కేంద్రంలోనీ తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాసరెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం నాడు



తెలంగాణ తల్లికి పాలాభిషేకం కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకుడు కేటీఆర్ ఆదేశానుసారం ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ మాజీ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ బాబు పిలుపుమేరకు మండల లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశాము అన్నారు. ఈ సందర్భంగా"జైతెలంగాణ, జైజై తెలంగాణ.."జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు అంటూ బిఆర్ఎస్ వర్ధిల్లాలని, అంటూ గులాబీ శ్రేణులు పెద్దపెట్టున నినాదాలు చేయడంతో, గోవిందరావు పేట మండల పరిధి, లోని పరిసరాలు దద్దరిల్లాయి.ఈ కార్యక్రమంలోడాక్టర్ హేమాద్రి, ఎండి బాబర్,ఆజ్మీర చందులాల్,బత్తుల రాణి, ఉట్ల మోహన్, ఫక్రుద్దీన్, కొండి రమేష్,బీ చౌదరి,కుమ్మరి వెంకన్న, బై కానీ ఓదెలు, గుండె శ్యామ్, జి కనకయ్య,బొడిగె రఘువీర్, బొల్లం ప్రసాద్,ఏ శ్యాం, ఏ అశోక్, పల్లెపు కుమార్, కొంపెల్లి భిక్షం రెడ్డి,చ్నుచుయాకోబు, పసుల భద్రయ్య, రాంబాబు, గట్టు ధర్మయ్య,సూరపనేని రవీందర్రావు, బండి నాగేశ్వరరావు, పసుల సమ్మయ్య ,రుద్రబోయిన మల్లేష్ గౌడ్, జి రమేష్,పాల్గొన్నారు.

## అట్టహసం గా సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**..వాజేడు ప్రభాత వార్త** సీఎం కప్ క్రీడా పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు.మండల స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనటానికి విచ్చేయగా క్రీడా పోటీలను ప్రారంభించడానికి తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీడీవో విజయ, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, మండల పంచాయతీ అధికారి శ్రీకాంత్ నాయుడు ముఖ్య



అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం లో వక్తలు మాట్లాడుతూ క్రీడాలు బాగా ఆడి రాష్ట్ర స్థాయి లో మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. క్రీడాలు ఆడటం మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. క్రీడాలు మానసికం గా శారీరకం గా ఉల్లాసం గా ఉండటానికి ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం మండల విద్యా శాఖధికారి వెంకటేశ్వరరావు క్రీడా జెండా ఆవిష్కరించగా తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్ రిబ్బన్ కత్తిరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆనందరావు, ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్ వ్యాయామ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరుణ, యశోద, పద్మ, దేవేంద్రమ్మ, నవీన్ పాల్గొన్నారు

## తహశీల్దార్ ని సన్మానించిన సాంబశివరెడ్డి

**మంగపేట డిసెంబర్10, ప్రభాతవార్త** మంగపేట మండలా నికి తహసిల్దార్ గా విధుల్లో చేరిన తోట రవీందర్ ని మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మంగపేట మండలంలో సమగ్ర సర్వే విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా తహసిల్దార్ మరియు మండల అధికార యంత్రాంగాన్ని అభినందించారు మండలంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సాంబశివరెడ్డి తహశీల్దార్ కి విజ్ఞప్తి చేశారు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సహకారంతో మంగపేట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరం కృషి చేద్దామని సాంబశివరెడ్డి అన్నారు అనంతరం కేరళ నుండి ప్రత్యేకంగా తెప్పించిన సుగంధ ద్రవ్యాలను తహశీ ల్దార్ కి సాంబశివరెడ్డి బహుకరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జుబురు మల్లేశ్వరరావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ బండారపు శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ నరసింహమూర్తి ధరణి ఆపరేటర్ తోలేం నరేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంగళ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శబ్దం వద్దు నిబంధనలు ముద్దుసైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

ద్విచక్ర వాహనదారులు వివిధ కంపెనీల వాహనాలతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్ లపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. మంగళవారం ట్రాఫిక్ పోలీసులు బుధవారం అదాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ల స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల తో శబ్ద కాలుష్యాన్ని పెంచి ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ద్విచక్ర వాహనాలకు అమర్చిన సైలెన్సర్ల పై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించడం తోపాటు సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో దాదాపు 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేయించారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82 వరంగల్ 61 ఉన్నాయి. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి టి సత్యనారాయణ మాట్లాడుతూ సిపి ఆదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు అట్టి వాహనదారులకు ఆర్టీఐ ద్వారా 03 నెలలు లైసెన్సు రద్దు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని అలాగే తమ మెకానిక్ లు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్ లపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని. ఏసిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు నాగబాబు.. రామకృష్ణ , సీతారెడ్డి, . ఎస్.ఐలు క్రాంతికుమార్, రామారావు తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# అదృశ్యమైన బాలిక అప్పగింత

## ఎస్సై ,సిబ్బందిని అభినందించిన ఏసిపి తిరుపతి,సిఐ రాజగోపాల్

ఐనవోలు,ప్రభాతవార్త

ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా బయటికి వెళ్లిన ఓ మైనర్ బాలిక అదృశ్యమైంది.వివరాల్లోకి వెళితే పంతిని గ్రామానికి చెందిన జన్ను రాజు కుమార్తె జన్ను సమత జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. ఈ క్రమంలో ఆమె తల్లిదండ్రులతో గొడవపడి ఎవరికి




చెప్పకుండా ఇంటి నుండి బయటికి వెళ్లగా సోమవారం వారి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు వెంటనే స్పందిం చిన ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ , సిబ్బంది మైనర్ బాలికను పట్టు కోవడం కోసం ఆమె ఇంట్లో ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా సాంకేతి పరి జ్ఞానంతో 24 గంటలు గడవక ముం దే అదృశ్యమైన బాలిక ఆచూకీ క నుగొని సిద్దిపేటలో ఉన్న ఆమె స్నే హితురాలు అక్షయ వద్దకు వెళ్లి తి రిగి హనుమకొండకు రాగా ఆమెను పట్టుకొని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.దీంతో మామునూర్ ఏసిపి తిరుపతి, పర్వతగిరి సీఐ రాజగోపాల్ లు ,ఎస్సై శ్రీనివాసు తో పాటు సిబ్బందిని అభినం దించారు.

# హెచ్ఎం నిర్మించిన కళావేదిక

## హెచ్ఎం ను అభినందించిన డీఈవో వాసంతి

ఐనవోలు, ప్రభాతవార్త

మండలంలోని పున్నే లు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు రాయరాకుల పరమే శ్వర్ రూ.120, 000ల తన సొంత ఖర్చులతో కళావేదికను నిర్మించా రు.అట్టి కళావేదికను హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మంగళవారం ప్రారంభించారు. అనంతరం హెచ్ఎం పరమేశ్వర్ ను డీఈవో వాసంతి, ఏ ఎం ఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంఈఓ ఆనందం అభినందిం చి శాలువాతో సత్కరించారు.కా ర్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మాధవి , ఉపాధ్యాయ మహిపాల్ రెడ్డి, కొమురయ్య, అన్నా రెడ్డి, ఇందిరా , రాహుల్ కుమార్, వెంకటయ్య, స్వప్న, విద్యార్థులు ఉన్నారు



# దివ్య పడిపూజ పుష్పం సుఖ మహోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో మంగళవారం శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం నందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయంలో దివ్య పడిపూజ పుష్పవిషేకం ఏర్పాటులో దాతలు తొగరు శ్రీలత నరేందర్ రెడ్డి, కోట సత్యవతి శ్రీనివాస్, మస్కట్ దేశ నివాసితులు శానగొండ సాయి సాకేత్, పద్మజాకర్ణాకర్, నర్సంపేట పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ మరియు వాసవి ఫ్రెండ్స్ అసోసియేషన్ నర్సంపేట ఆలయ గురుస్వామి గందె సుజాత సంజీవరావు దంపతుల కుమారుడు రాకేష్,రమేష్,వెంకటేష్, మండల మమతా గౌరీ శంకర్ రెడ్డి, చిందం కళావతి వీరన్న కుమారులు ప్రశాంత్ ద్రావ్య దక్షిత శ్రీయాన్స్ అర్చన్లు ఆలయ అధ్యక్షులు కమిటీ చేతులమీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి 108 పుష్ప గంపలతో గర్భగుడి యందు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి మూలవిరాట్కు పుష్పాభిషేకం చేయగా పడిపూజ దాతలు శిరస్సు పై స్వామివారి విగ్రహాన్ని పదునెట్టాంబడి పై ఆసంగం చేయగా పూజ నిర్వాహకులు శ్రీమాన్ శ్రీ బ్రహ్మ శ్రీ వెంకటేష్ శర్మ 18 కలశాలపై పుష్పాలు దివ్య జ్యోతిలతో అభిషేకాలు చేయగా దాతలు నైవేద్యం శిరస్సుపై ధరించి స్వామివారికి సమర్పించగా మాలదార స్వాములకు భక్తులకి మహానదుల ప్రసాదం వితరణ చేశారు.తదుపతి మంగళవారం ఆలయంలో 27వ మహా అన్నదాన ప్రసాద వితరణలో దాతలుగా పెరమాండ్ల మానస శ్రీధర్ రెడ్డి. కంది పద్మావతి కొమురారెడ్డి దంపతుల కుమారుడు శివశంకర్రెడ్డి జన్మదిన సందర్భంగా కొంచెం లావన్య కృష్ణ మూర్తులు అన్నదాన ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పూజారి వెంకటేష్ శర్మ మాట్లాడుతూ పల్లివేట పంబ రట్టు నర్సంపేటలో అతిపెద్ద వైభవంగా జరిగిందని,కేరళలో చేస్తున్న పూజ విధానం ఇక్కడ భక్తుల సహకారంతో జరగడం చాలా ఆనందకరంగా భావిస్తూ ఆలయంలో అభివృద్ధి కోసం ప్రతి భక్తుడు తమ వంతు సహాయంగా ప్రతి నెలకు భక్తితో ఆర్థిక సహాయం చేస్తూ దీప నైవేద్యంలకి ఖర్చు చేయాలని కోరుతూ రైతు బాగుంటే ప్రపంచం బాగుంటుంది ప్రతి భక్తుడు మాల ధరించాలి అయ్యప్ప దీక్షలో కోరుకోవాలి అని వివరిస్తూ శబరిమలై యాత్రలో ప్రతి భక్తుడికి భద్రత ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉన్నాయని చెప్పారు.ఆలయ చైర్మన్ దంపతులకు ఘనంగా శాలువా పుష్పాలతో సన్మానం చేస్తూ 31వ వివాహ దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్ గుప్తా, చెకిలం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల నిర్వహకులపై అదనపు కలెక్టర్ ఆగ్రహం

## -నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

నల్లబెల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సరిగా నిర్వహించకపోవడంతో నిర్వహకులపై వరంగల్ జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం మండల కేంద్రంతో పాటు నరక్కపేట గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన అన్నదాతలతో ఆమె



నేరుగా మాట్లాడారు.అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం సూచించిన సౌకర్యాలు లేకపోవడంతో నిర్వహకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలు చేసే ముందు తేమ శాతాన్ని నిర్ధారించే యంత్రం పని చేయకపోవడంతో ఏపిఎం సునీత పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహకులు సరైన సౌకర్యాలను కల్పిస్తే ప్రైవేట్ వ్యాపారులకు రైతులు ధాన్యం విక్రయించరని ఆమె పేర్కొన్నారు.నిర్వహకులు సరిగా కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించకపోవడం చేతనే అన్నదాతలు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు.ఇప్పటికైనా రైతాన్నలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా కొనుగోలు కేంద్రం నిర్వహకులు ప్రభుత్వ సూచనల మేరకు త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేసి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఆమె నిర్వహకులను ఆదేశించారు.

-అన్నదాతలు అపోహపడకండి...

ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేపడతారని అక్కడక్కడ వచ్చే అపోహాలను నమ్మవద్దని ఆమె రైతులకు సూచించారు.చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేస్తారని ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగవరు చుకోవాల న్నారు.అన్నదాతలు వరి ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టిన తరువాతనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సరైన మద్దతు ధరను పొందాలని ఆమె కోరారు.వీరి వెంట డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఏపిడి రేణుక, డిపిఎం భవాని, స్థానిక తాసీల్దార్ ముప్పు కృష్ణ, కొనుగోలు కేంద్ర నిర్వహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న రామాలయం ప్రహరిస్థలం

## -ఖాళీ స్థలంలో పందుల స్వైరవిహారం

## -గదుల నిర్మాణంతో మున్సిపాలిటికి అదనపు ఆదాయం

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్10,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి కేంద్రంలోని రామాలయం ప్రహరిగోడ ప్రక్కన ఉన్న ఖాళీ స్థలం ఉందని ఆ స్థలంలో గదులు నిర్మించి మున్సిపాలిటికి అదనపు ఆదాయాన్ని సమకూర్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఆలయ ప్రహరిగోడ వెంబడి ఉన్న ఖాళీ స్థలంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఈ స్థలానికి ప్రక్కనే మెయిన్ రోడ్డు ఉండడంతో గదులు నిర్మిస్తే చిరువ్యాపారస్తులకు ఉపయోగంతో పాటు మున్సిపాలిటికి ఆదాయం లభిస్తుంది. పక్కనే రైల్వే స్టేషన్ ఉండడంతో దూర ప్రాంతాలకు వెళ్లేవారు అట్టిస్థలంలో తమ వాహనాలను అక్కడే పార్కింగ్కు కోసం వాడుకుంటున్నారు. మెయిన్రోడ్డుకు పక్కనే ఉండడంతో చెత్తచెదారం వేయడం వలన ఆలయానికి వచ్చే భక్తులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ స్థలాన్ని అలా వదిలేయకుండా గదులు నిర్మించి కిరాయిలకు ఇవ్వడం ద్వారా మున్సిపాలిటికి ఆదాయం చేకూరుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటి కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే దీనిపై దృష్టిసారించి తక్షణమే ప్రహరిగోడ ప్రక్కన గదులు నిర్మించేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ ప్రజలు, రామాలయ భక్తులు కోరుతున్నారు.



## బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ హన్మకొండ డివిజన్ అధ్యక్షులుగా .నార్లగిరి మహేందర్

### హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘ నాయకులు..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

స్థానిక ప్రెస్ క్లబ్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశంజరుగగా . ముఖ్య అతిథిలు గా హాజరైన బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ పాల్గొనీ ఈ సందర్భంగావారు మాట్లాడారు హన్మకొండ డివిజనల్ అధ్యక్షులుగా ఎల్కతుర్తి మండలం వీరానారాయణపూర్ గ్రామానికి చెందిన నార్లగిరి మహేందర్ ను నియమించినట్లు వారు అధికారికంగా ప్రకటించగా నార్ల గిరి మహేందర్ సంతృప్తి వ్యక్తం చేశారు వారు మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సీనియర్లతో నడుచుకుంటానని ఈ సందర్భంగామహేందర్ అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవస్థపాక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ తో పాటుడివిజన్ నాయకులు మండల నాయకులు గ్రామస్తులు తోటి సంఘ నాయకులు తదితరులు హర్షం వ్యక్తం చేసినారు






## డిఎంహెచ్ఓ ను కలిసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఇటీవల డిఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి సాంబశివరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతం చేయడంలో తమ సంఘం పూర్తి సహకారం అందిస్తుంది అని పేర్కొన్నారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల కోసం వైద్య శిబిరాలు నిర్వహించడంలో తమ వంతు కృషి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ జి రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి /అడ్మినిస్ట్రేటివ్ అధికారి కోల రాజేష్ కుమార్ , సంఘం సహచరులు టి. మాధవరెడ్డి, సతీష్ రెడ్డి ప్రసన్న కుమార్, వి. అశోక్ రెడ్డి, వేణు గోపాల్, ఈదురు అనిల్ కుమార్ , మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మానసిక ఉల్లాసానికే క్రీడలు: జెడ్పి సీఈవో విద్యాలత

భీమదేవరపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త:

విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు తోడ్పడతాయని జెడ్పి సీఈఓ విద్యాలత అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రం లో మండల




స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జడ్పీ సీఈఓ ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గెలుపు ఓటములకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలు శరీర ధృవత్వమే తోపాటు సమస్యలను ఎదుర్కోవడానికి ధైర్యాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ఎమ్మార్వో ప్రవీణ్ సబ్ రిజిస్టర్ కిషన్ నాయక్ కొండల విద్యాధికారి సునీత రాణి ముల్కనూర్ఎస్ఐ సాయిబాబు ఎంపీ ఓ నాగరాజు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పీటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు ఆత్మీయ పరామర్శ

### ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి మాతృమూర్తి సరోజన సోమవారం ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మంగళవారం కార్పొరేటర్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి సరోజన అంతిమయాత్రలో పాల్గొన్నారు.రిపోర్టర్ కుటుంబానికి పరామ ర్శఅ నంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ రాజ్ న్యూస్ సీనియర్ రిపోర్టర్ మట్ట దుర్గా ప్రసాద్ తండ్రి కనకారావు మంగళవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలియగానే మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రసాద్ నివాసానికి వెళ్లి కనకారావు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అంతేకాకుండా తక్షణసాయంగా 25000/ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల్ నవీన్ రాజ్, కొత్తపల్లి శ్రీనివాస్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు కోడం శివక్రిష్ణ, తోట వేణు, మబ్బు ప్రవీణ్, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## లాంఛనం గా సీఎం కప్ పోటీలు ప్రారంభం

### ఓ సిటీ స్టేడియంలో ప్రారంభించిన ప్రజాప్రతినిధులు అధికారులు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను వరంగల్ నగర పరిధిలోని ఓ సిటీ స్టేడియంలో అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు లాంఛనంగా ప్రారంభించారు. వరంగల్ జిల్లా పరిధి లో ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్ పోటీలను ప్రారంభించినట్లు పోటీల బాధ్యులు కాశీబుగ్గ సర్కిల్ 1..డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ నిర్వహణలో భాగంగా అర్బన్ లెవెల్ స్థాయిలో వరంగల్ ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించి క్రీడా పోటీలను ప్రారంభించుకోవడం జరిగిందని మూడు రోజుల పాటు రెండు మండలాల స్థాయిలో గురువారం వరకు మూడు రోజులపాటు వివిధ క్రీడాంశాలలో క్రీడలను నిర్వహించుకోవడం జరుగుతుందని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలు విజయవంతం కావడానికి సహకరించాలని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. క్రీడా పోటీలలో ప్రారంభ రోజైన మంగళవారం ఖో ఖో వాలీబాల్ క్రీడాంశాలలో పోటీలు ప్రారంభం అయ్యాయి.కార్యక్రమం లో భాగంగా కార్పొరేటర్లు అధికారులు క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహణ అనంతరం వివిధ జట్ల మధ్య పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని పెంపొందించడానికి ప్రజాప్రతినిధులు ఖోఖో వాలీ బాల్ క్రీడాంశాల్లో పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, అరుణ విక్టర్ సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిపి రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ, డా. రాజేష్ ఎంఈఓ లు పీడీలు పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహ మార్పు పై నిరసన

### ప్రజాభివృద్ధితో మెప్పు పొందాలి: మాజీజడ్పిటిసి వంగ రవి

### తెలంగాణ కవులకు మేధావులకు అవమానం: మండల పార్టీ అధ్యక్షులు సురేందర్

భీమదేవరపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త:

తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై బిఆర్ఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. మంగళవారం రోజున బిఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీజెడ్పిటిసి వంగర వి మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ హాజరై తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వారు మాట్లాడుతూ ప్రజాభివృద్ధి సంక్షేమ పథకాలతో మెప్పు పొందాలని బూటకపు గ్యారంటీలతో మెప్పు పొందాలనుకోవడం సమంజసం కాదని మాజీజెడ్పీటీసీ వంగ రవి అన్నారు. ప్రపంచంలోనే ఏ రాష్ట్రానికి లేని విధంగా తెలంగాణ తల్లి విగ్రహం తలపైకిరీటాన్ని, చేతిలో బతుకమ్మను కవులు, మేధావుల రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ మార్పు చేయడం అవమానించడమే అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం గద్ద కుమారస్వామి,మండల యూత్ ప్రధాన కార్యదర్శి కుడి కందుల రాజు మాడిశెట్టి కుమారస్వామిముల్కనూర్ యూత్ అధ్యక్షులు గుడికందుల పూర్ణచందర్ ఎదులాపురం సంపత్ తదితర బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## సీఐ..ఎంఏ సుకూర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అర్చకులు

### కాంగ్రెస్ సీనియర్ నేత మీసాల ప్రకాష్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ నగరం 27వ డివిజన్ లోని స్థానిక ఇంతె జార్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎంఏ సుకూర్ జన్మదినం సందర్భంగా గోవిందరాజ స్వామి ప్రధానార్చకులు వర యోగుల శ్రీనివాస స్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మీసాల ప్రకాష్ తో కలిసి ఇన్స్పెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొంతి మోహన్ రెడ్డి, దౌడు నాగరాజు, గూడ శారద తదితరులు ఇన్స్పెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# పోలింగ్‌స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్‌స్టేషన్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 12వ తేదీలోపు తెలియచేయాలని జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా రాజకీయ పార్టీలకు తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం అదనపు కలెక్టర్‌పింకేష్‌కుమార్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్‌కేంద్రాల జాబితాను రూపొందించినట్లు, ఇప్పటికే ఈనెల 7న జిల్లాలోని అన్ని మండలాలు, జీపీలలో ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 283



గ్రామపంచాయతీలు, 2576వార్డులు ఉండగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 2576పోలింగ్‌కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 12లోపు తెలుపవచ్చునని, 12న ఉదయం 11గంటలకు ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలో అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. అభ్యంతరాలను 13న పరిష్కరించడం జరుగుతుందని ఈనెల 17న అన్నిమండలాలు, గ్రామపంచాయతీలలో తుదిపోలింగ్ కేంద్రాల జాబితా అని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం డ్రాఫ్ట్ ఓటరు జాబితాకు సంబంధించి 2024 నవంబరు, 23నుంచి 2024 డిసెంబరు 9వరకు నిర్వహించిన వినతులు అభ్యంతరాల ప్రక్రియలో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా 170కొత్తఫారం, 19దరఖాస్తులు అందాయని, ప్రస్తుతం ఈ దరఖాస్తులను సరిచూసే ప్రక్రియ కొనసాగుతుందని, తుది ఓటరు జాబితాను డిసెంబరు 30న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డీపీవో స్వరూప, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో గల అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా జిల్లాలోని అన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన అధికారులు, డీఎంహెచ్ఓ, డీడబ్ల్యుఓ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం అరవైఆరు విద్యాసంస్థలు ఉన్నాయని, వాటిల్లో మొత్తం 12వేల 940మంది విద్యార్థులు



చదువుతున్నారని తెలిపారు. ఈవిద్యాసంస్థల్లో విద్యార్థులకు హెల్త్‌క్యాంపులు ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఆరోగ్యపరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించుకోవాలన్నారు. అలాగే స్పెషల్ క్యాంపెయిన్‌కింద కంటి పరీక్షలు విద్యార్థులందరికీ చేయాలని, అంగన్వాడీ కేంద్రాల చిన్నారుల కోసం పీడీయాట్రిషియన్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటుచేయాలన్నారు. టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతుల్లో అన్ని సబ్జెక్టులపై పట్టుసాధించే విధంగా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మోటివేషన్ తరగతులను ప్రారంభించాలన్నారు. అలాగే నషాముఖ్‌భారత్, బేటీ బచావో, బేటీ పడవో కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యాసంస్థల్లో కంప్లయింట్ బాక్స్ ఏర్పాటుచేయాలన్నారు. ఆహారం విషయంలో సరుకుల రిజిష్టర్, టెస్టింగ్ రిజిష్టర్ లను సరైన విధంగా నిర్వహించాలన్నారు. అన్ని వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అందుకు తగిన పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమన్వయ సమావేశంలో బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, డీడబ్ల్యుఓ ఫ్లోరెన్స, ఈఈ పీఆర్ శ్రీనివాస్‌రావు, ఈఈ మిషన్ భగీరథ శ్రీకాంత్, సంక్షేమ పాఠశాలల అధికారి విక్రమ్, మున్సిపల్ కమిషనర్, డీఎంహెచ్ఓ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సమగ్ర శిక్షణ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరు రమేష్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మెను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, ప్రతీ ఉద్యోగికి జీవితభీమా రూ.20లక్షలు ఆరోగ్యబీమా పదిలక్షల సౌకర్యం కల్పించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు పదవీ విరమణ బెనిఫిట్స్‌కింద 25లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని, పార్ట్‌టైం టీచర్లకు 12నెలల వేతనం అందించాలని డిమాండ్‌చేశారు. గత సంవత్సరం



సమగ్ర శిక్షుద్యోగులు తలపెట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా హన్మకొండ జిల్లాలో అప్పటి పీసీసీ అధ్యక్షత హోదాలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సెమ్మకు సంఘీభావం తెలియచేసి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వందరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు పరిష్కారిస్తామని నేటివరకు కూడా నెరవేర్చకపోవడం వల్లే ఈరోజు తిరిగి సమ్మె కొనసాగించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి డిమాండ్లను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బైరవని దయాకర్, గోలి రవీందర్‌రెడ్డి, గోరంట్ల యాదగిరి, వెంకటేశ్వర్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు డి.రాణి, అన్నపూర్ణ, రాధిక, మహాలక్ష్మి, రాజశ్రీ, నవీన, డీపీవో సిబ్బంది, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పీజీటీలు, సీఆర్‌టీలు, నాన్‌టీచింగ్ సిబ్బంది, యుఆర్‌ఎస్ ఉపాధ్యాయులు, ఎమ్మార్సీలో పనిచేసే ఎంఐఎస్ కోఆరినడనేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసెంజర్లు, కాంప్లెక్స్‌స్థాయిలో పనిచేసే క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, పాఠశాల స్థాయిలో పార్ట్‌టైం టీచర్లు సమ్మెలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాల్లో క్రీడాపోటీలు

*తరిగొప్పుల, డిసెంబరు10 ప్రభాతవార్త :*

ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించారు. మండల, గ్రామస్థాయిలో విద్యార్థులు కబడ్డీ విభాగంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాణాప్రతాప్, తహసీల్దార్‌లు నాగేంద్రచారి, ఎస్ఐ శ్రీదేవి, మండల విద్యాధికారిణి జానకి, ఎంపీఓ మాలతి, గ్రామపంచాయతీ సెక్రటరీ భాగ్యలక్ష్మి, మండల వ్యాయామ ఉపాధ్యాయులు సుమలత, శైలజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# సమగ్ర శిక్ష "పోరాటంలో నేను సైతం"

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*




తల్లి చేస్తున్న పోరాటానికి చంటి పాపకూడా తోడయింది. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు మంగళవారం చేపట్టిన దీక్షలు కనిపించిన దృశ్యమిది. చిల్పూరు కేజీబీవీలో గణిత ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న రాధిక తన ఏడాది కూతురుతో కలిసి దీక్షలో పాల్గొన్నారు. చంటిపాపను ఎత్తుకొని వీ వాంట్ జస్టిస్ ప్లకార్డు పట్టుకుని దీక్షలు పాల్గొనడం అందరి దృష్టిని ఆకర్షించింది. చిన్నారి సైతం తమ ఉద్యమానికి మద్దతునిచ్చిందంటూ అక్కడున్న ఉపాధ్యాయులు సంతోషం వెలిబుచ్చారు.

# బీసీ సంక్షేమసంఘం యువజనవిభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

*జనగామ టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త :*




బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపుమేరకు జనగామ జిల్లా కలెక్టరేట్‌ను జనగామ బీసీ సంక్షేమసంఘం, యువజన విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి, జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈబీసీ మైనార్టీ విద్యార్థుల గత రెండేళ్ల ఫీజుల బకాయిలు నాలుగువేల కోట్లు వెంటనే చెల్లించాలని, ఇంటర్ డిగ్రీ, పీజీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలని, అదేవిధంగా విదేశీ విద్యకు అమెరికా ఇంగ్లాండ్ కెనడా ఆస్ట్రేలియాలో చదివే విద్యార్థులందరికి రూ.20లక్షల స్టైఫండ్ మంజూరు చేయాలని, బీసీ కాలేజీహాస్టళ్లకు గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, అలాగే అన్ని ఉద్యోగ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకుని విద్యార్థుల భవిష్యత్‌పై జాప్యం చేసుకోవద్దని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం ఉపాధ్యక్షులు నిమ్మల కుమార్, ప్రధాన కార్యదర్శి పిట్టల రజనీకాంత్, పసునూరి రంజిత్, బోళ్లరాజ్‌కుమార్, నీల సాంబరాజు, మారబోయిన శ్రీనివాస్, దూసరి శంకర్, దాసరి అజయ్, పిట్టల నవీన్, బండి ఉదయ్, పిట్టల రాకేష్, యాకన్న, బండి సంజీవులు, భాస్కర్ పాల్గొన్నారు.



# కార్పొరేట్ సంస్థలకు వరాలు పేద ప్రజలపై భారాలు

**-సిపిఐ రాష్ట్ర సమితి**

**సభ్యులు పంజాల రమేష్**

*నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



కార్పొరేట్ సంస్థలకు వరాలు పేద ప్రజలపై భారాలు మోపుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. మంగళవారం నర్సంపేట మండల సమితి సమావేశం మధన్నపేట రోడ్డు సిపిఐ కాలనీలో అయిత యాకుబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంజాల రమేష్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత దేశ సంపదను కార్పొరేటర్ సంస్థలకు ధారా దత్తం చేస్తూ దేశ సంపద దోచుపెడుతూ సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే ఆర్థిక విధానాలను అవలంభిస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపి పై ప్రజలు పోరాటాలు చేయాలని వంద సంవత్సరాలు నిండిని సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగరవేసి ఎర్ర జెండా పండుగలు చేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని రైతు భరోసాను వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రజా పోరాటాలు తప్పవని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విభజన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యపూరితమైన వైఖరి అవలంభిస్తా ఉంటే సిపిఐ అనేక పోరాటాలు చేయడం వల్ల కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందని మిగతా హామీలు అమలు చేసేంతవరకు సిపిఐ పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గొంపల్లి మునీశ్వర్, అక్కపెల్లి రమేష్, మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, మండల నాయకులు ఇల్లందుల సాంబయ్య, వడ్లకొండ స్వామి, పిట్టల సతీష్, సింగారపు శైలజ, చెట్టే మమత తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని నిరసన తెలియజేసిన విద్యార్థులు

*నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని ఎగ్జామ్ ప్యాడ్ పెన్నులు పట్టుకొని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు నిరసన తెలియజేశారు. అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాలేక డిగ్రీ ,పీజీ బిడి, బీటెక్, బీఫార్మసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ ఉన్నత విద్య అభ్యసించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం శీతాకాలం అసెంబ్లీ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8303కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేన పక్షాన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతామని అన్నారు. విద్యార్థినిలు కావ్య, రచన, రమ్య, భాగ్యశ్రీ, భవిత, సుజాత, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా స్పెషల్ ఆఫీసర్

*నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలో భాగంగా జిల్లా స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి నర్సంపేట పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలు మరియు పాఠశాలలను మంగళవారం సందర్శించారు. దీనిలో భాగంగా రామాలయం ప్రాథమిక పాఠశాల మరియు పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనిఖీలో ఆహార పదార్థాల నిలువలు, స్టాక్ చేసుకునే పద్ధతి, వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, పద్మ, అంగన్వాడీ టీచర్లు, నల్లా భారతి, బత్తిని శిరీష, ఎండి గౌసియా, ఆయా సునీత ఉన్నారు.

## విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు క్రీడలు దోహదం

**-మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ**

*చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

విద్యార్థులు యువకుల్లో స్ఫూర్తిని నింపేందుకు క్రీడలు ఎంతగానో దోహద పడుతాయని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. మూడు రోజులుగా కొనసాగే సీఎం కప్పు మండల స్థాయి క్రీడా పోటీలు చెన్నారావుపేటలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామీణ యువతలో సామూహికతను, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో సీఎం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మానసిక స్థితి మెరుగు పడుతుందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభను గుర్తించి వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడం సీఎం కప్ క్రీడల ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఫణికుమార్, ఎస్సై రాజేష్ రెడ్డి, సీఎం కప్ క్రీడల జిల్లా పరిశీలకులు లింగమూర్తి, ఎంపీడీవో శ్రీవాణి, ఎంఈఓ బైరి సరళ, సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కంది గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వీరగోని స్వప్న, భిక్షపతి, రమేష్, కమలమ్మ, మంజుల, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ఆశ వర్కర్లపై పోలీసుల లాఠీచార్జి అమానుషం

**-ఆశ వర్కర్లకు అండగా ఉంటా**

**-నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

*నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



న్యాయ పోరాటం చేస్తున్న ఆశ వర్కర్లపై లాఠీచార్జి చేయడం అమానుషమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశా వర్కర్లకి నెలకు 18వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ న్యాయమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఆశా వర్కర్లు మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసులు ఆడపిల్లలు అని కూడా చూడకుండా వారిపై లాఠీచార్జి చేసి అమానుషంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. గత కేసిఆర్ ప్రభుత్వం ఆశ వర్కర్లను గుర్తించి 1500 రూపాయలకు తీసుకెళ్లిందని వారికి సముచిత స్థానం కల్పించి గౌరవప్రదంగా ఉండటానికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పిఆర్‌సిలో జీతం పెరిగే విధంగా కేసిఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే రేవంత్ ప్రభుత్వం వారితో సర్వేల పేరుతో వెట్టి చాకిరి చేపించుకుంటూ డబ్బులు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు ఎవరు అధైర్య పడవద్దని వారికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇచ్చారు.

## పోలీసు యంత్రాంగం ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**-డిసిపి రవీందర్**

*చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



ఏ మాత్రం నిర్లక్ష్యం లేకుండా పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డిసిపి రవీందర్ అన్నారు. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం డీసీపీ రవీందర్ సందర్శించారు. తనిఖీల్లో భాగంగా స్టేషన్‌లోని పలు రకాల రికార్డులను, స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణాల్లో పోలీసు నిఘా ఉండాలన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణ ఎంతో ముఖ్యమన్నారు. అలాగే వివిధ సమస్యలు కేసులతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారి ఫిర్యాదులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అలాగే డిసెంబర్ పూర్తి కావస్తున్నందున పోలీసులు నిరంతరం నిఘా కొనసాగించాలన్నారు. నెక్కొండ ఇన్చార్జ్ సిఐ సాయి రమణ, ఎస్సై రాజేష్ రెడ్డి, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చక విగ్రహాలు మారుస్తున్నారు

*చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక విగ్రహాలను మారుస్తున్నారని బిఆర్ఎస్ యూత్ విభాగం మండల ఇన్చార్జి కంది కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ జడ్పీ కో ఆప్షన్ ఎండి రఫీలు అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్పు తీసుకొస్తామని చెప్పి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చూడాలనే కాంగ్రెస్ పాలకులు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మి నాయక్, మాజీ ఎంపిటిసి దారావతు శ్రీను, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సురేష్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, సీనియర్ నాయకులు రాజలింగం, నర్మెట్ట సాంబయ్య, పోలేపల్లి రమేష్, మేకల సదయ్య, జంగిలి కిరణ్, మంద చిన్ను, జంగిలి రాజేష్, జంగిలి సతీష్, ములుక సాంబయ్య, బాలాజీ, అశోక్, దేవ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడోత్సవాల్లో అపశృతి

**-మహిళా పీఈటీకి విరిగిన కాలు**

*నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



సీఎంకప్ క్రీడోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో నిర్వహించిన క్రీడాత్సవాలలో అపశృతి చోటుచేసుకుంది. మున్సిపల్ చైర్మన్ గుంటి రజినికిషన్ ఆటలు ప్రారంభించిన అనంతరం సోమ్యాచ్ ఆడుతున్న క్రమంలో క్రీడాకారులు మహిళా పీఈటీ కల్వచర్ల శ్రీలత మీద పడటంతో ఆమె కాలుకు తీవ్ర గాయమైంది. లేవలేని పరిస్థితిలో ఉండటంతో ఆమెను వెంటనే మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని తన వాహనంలో నర్సంపేట ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్ పరిశీలించగా ఆమె కాలు విరిగిందని చెప్పారు.

# సుఖ ప్రసవాలకు అనుకూల విధంగా మార్గదర్శకాలు

**-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ ప్రోటోకాల్ శిక్షణ కార్యక్రమాన్ని ఐడిఓసీలో డిఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈశిక్షణలో జిల్లా నుండి 140మంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్టేట్ టీం సభ్యులు డాక్టర్ రోహిణి, డాక్టర్ శివప్రసాద్, భాస్కర్ సంపత్ పాల్గొన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ సమస్యలు రక్తహీనత, డయాబెటిస్, టీబీ, హెచ్ఐవి, జాండీస్, పీపీఎచ్, ఏపీహెచ్, ఎపిలెప్సీ వంటి జబ్బుల గుర్తింపుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు సరైన చికిత్సఐ అందించి సుఖప్రసవానికి అనుకూలమైన విధంగా మేనేజ్ చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. అమ్మకోసం ఆన్లైన్ యాప్ ద్వారా గర్భిణీల సర్వే, సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో పిఓ ఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## జీతం పెంపుపై హోంగార్డ్స్ హర్షం

**-సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి హోంగార్డుల క్షీరాభిషేకం**

భూపాలపల్లి క్రైం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



హోంగార్డుల రోజువారి వేతనం 1000కి పెంపు చేయడంతో పాటు, ప్రమాదవశాత్తు చనిపోతే 5లక్షల ఎక్స్గ్రేషియా, వీక్లీ పరేడ్ అలవెన్స్ ను రూ.200కు పెంచడంతో పాటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 2025జనవరి 1నుంచి హోంగార్డులకు వర్తింప చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి, ఈనెల 6న హోంగార్డుల రైజింగ్ డే సందర్భంగా ప్రకటించారు. ఈసందర్భంగా మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో హోంగార్డులు వర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో హోంగార్డ్ నాయకులు మొగిలి, వెంకటేష్, శ్యాం, సౌమ్య, లాలయ్య, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా జీవించడం మానవ హక్కుల్లో ప్రధానం

**-ప్రజారోగ్యాన్ని కాపాడటంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యం**

**-సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి**

**-ఘనంగా మానవ హక్కుల దినోత్సవం**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి




రాజ్యాంగంలోని ఆర్టికల్21, ఆరోగ్యంగా జీవించే హక్కును కల్పించిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాంరెడ్డి తెలిపారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐడిఓసి కాన్ఫరెన్స్



హాల్లో సమావేశం నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జడ్జీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ స్థాయిలో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యశాఖ సిబ్బంది నిరంతరం కృషి చేయాలని అన్నారు. నాగరిక సమాజంలో లింగ వివక్షతకు తావు లేదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని జడ్జీ పేర్కొన్నారు. ఆర్టికల్14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానం అనే హక్కును పొందడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఏఎన్ఎంలు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్పిఎస్ రాష్ట్ర కమిటీలో పలువురికి చోటు

భూపాలపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీ లో జయశంకర్ భూపాలపల్లికి చెందిన పలువురికి అవకాశం కల్పించినట్లు రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. టి ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తౌటం ప్రభాకర్, కార్యదర్శిగా భాగవతం బిక్షపతి, జాయింట్ సెక్రటరీ గాదె రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొలిపాక ప్రసాద్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలు వస్తుందని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన నాయకులకు రాష్ట్ర కమిటీలో ప్రాతినిధ్యం కల్పించడం పట్ల జిల్లా కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

## పోలీంగ్ కేంద్రాలపై 12లోగా అభ్యంతరాలు తెలియజేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రకటించిన పోలీంగ్ కేంద్రాలపై ఈనెల 12వ తేదీ వరకు అభ్యంతరాలు తెలియజేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ తెలిపారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలో పోలీంగ్ కేంద్రాల్లో మార్పులు, చేర్పులల్లో అభ్యంతరాలు తెలియజేయాలనే అంశంపై డిపిఒ నారాయణ రావుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీంగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటించామన్నారు. జిల్లాలోని 240గ్రామ పంచాయతీల పరిధిలో 2044వార్డులున్నాయని, 2,95,246మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 2044పోలీంగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటించామని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు పోలీంగ్ కేంద్రాలను పరిశీలించి జాబితా రూపొందించగా జిల్లా కలెక్టర్ ఆమోదించారని తెలిపారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్న కేంద్రాలను విడదీసి అవసరమైన చోట నూతన పోలీంగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, కుటుంబ సభ్యుల ఓటర్లు వేర్వేరు కేంద్రాల్లో ఉంటే ఒకే చోటకు చేరుస్తూ ఈజాబితాలు రూపొందించారని పేర్కొన్నారు. పోలీంగ్ కేంద్రాల ఏర్పాటులో అభ్యంతరాలపై మండల స్థాయిలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల్లో సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఈనెల 12వరకు పోలీంగ్ కేంద్రాలపై అభ్యంతరాలు స్వీకరించి 13వ తేదీ వరకు పరిష్కరించనున్నారని, అనంతరం 17న పోలీంగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించనున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ బాధితుడికి అప్పగింత

ప్రభాతవార్త, రేగొండ :

సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగించినట్లు రేగొండ ఎస్సై ఎన్.సందీప్ కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.గత కొన్ని నెలల క్రితం దసరా రోజున రమేష్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కానిస్టేబుల్ ప్రవీణ్ సీఈఐ ఆర్ పోర్టల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న ఫోను గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ ఎన్. సందీప్ కుమార్ తెలిపారు. ఫోను విలువ దాదాపు 18 ఉంటుందని పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు బాధితుడు తెలియజేశారు.




## రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇమామ్ బాబా షేక్

**-రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ అజారుద్దీన్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



భూపాలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టిజీఆర్ఎస్ఏ) సమావేశంలో నూతనంగా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఇద్దరు రెవెన్యూ ఉద్యోగులకు స్థానం దక్కింది. వారిలో ఇమామ్ బాబా షేక్, డిప్యూటీ తహశీల్దార్(ఎలక్షన్) భూపాలపల్లి మండలం తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మరియు సయ్యద్ అజారుద్దీన్, అదనపు గిర్దావర్ భూపాలపల్లి మండలం తెలంగాణ రెవెన్యూ సరీవసెస అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈసందర్భంగా వారికి రెవెన్యూ ఉద్యోగులు సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

టేకుమట్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త



టేకుమట్ల మండలంలోని జెడ్ పి ఎస్ ఎస్ వెలిశాల పాఠశాలలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి శైలజ, స్థానిక ఎంపీడీవో పనస అనిత మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం క్రీడలు ఆరోగ్యాన్ని ఇవ్వడమే కాకుండా క్రమశిక్షణను నేర్పిస్తుందన్నారు. యువత క్రీడా స్ఫూర్తిని పొంది క్రీడల్లో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుధాకర్, వెలిశాల పాఠశాల హెడ్మాస్టర్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ పృథ్వీరాజ్, సమత, ఆనంద్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీ చర్యలు

## -జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సవ్‌టోప్పో



*మహబూబాబాద్,డిసెంబర్10,ప్రభాతవార్త:*
జిల్లాలో గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సవ్‌టోప్పో తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, అధనపు ఎస్పి చెన్నయ్య, ఆర్సిఓ డాక్టర్ బలరాంనాయక్‌లతో కలసి వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 21పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 7470మంది విద్యార్థులు పరీక్షకు హాజరవనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10గంటల నుండి 12.30గంటల వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకు, 16వ తేదీ కూడా ఉదయం, మధ్యాహ్నం పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించడం జరుగుతుందని ఆ ప్రాంతంలో జీరాక్స్ సెంటర్లు మూసివేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సదుపాయం, టాయిలెట్స్, త్రాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని నిర్వహకులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, డిపిఓ హరిప్రసాద్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్‌కుమార్, తహశీల్దార్లు, పరీక్షల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్, కలెక్టరేట్ పర్యవేక్షకులు భద్రకాళి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం



## ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

*మహబూబాబాద్ రూరల్,డిసెంబర్10,ప్రభాతవార్త:*




మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయుడు రామ సహాయం శ్రీధర్‌రెడ్డి చొరవతో ఈ యెడాది 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళ స్నాక్స్ అందించుటకు రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం రమేష్‌బాబు మాట్లాడుతూ పూర్వవిద్యార్థులు అందజేసిన విరాళాలతో పదొవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి ఉన్నతస్థాయికి చేరుకొని పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విరాళం అందించిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థుల మేకల కృష్ణయ్య, బొక్క వెంకటరెడ్డి, బెల్లంకొండ యాకయ్య, సోహెన్‌బీ, శ్రీనివాసరావు, తిరుపతి, శోభారాణి, సతీష్‌కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, యుగంధర్, కవిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

*మహబూబాబాద్ టౌన్,డిసెంబర్10,ప్రభాతవార్త:*
వసతిగృహాల్లో నాల్గొవతరగతి సిబ్బంది తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్ సారంగపాణి, డాక్టర్ నాగేశ్వరరావులు అన్నారు. మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.మురళిధర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పిల్లలు తినెముందు, తిన్న తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలన్నారు. ఆకుకూరలను శుభ్రంగా కడుగాలని, వంటసామాగ్రి శుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు వేడి ఆహార పదార్థాలను అందించాలన్నారు. వంట చేసేవారు ఆరోగ్యసమస్య లేకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పడుకునే బట్టలను, బెడ్‌సీట్లను వారానికి ఒకసారి మార్చాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫిసర్‌లకు తెలిపారు. అంటువ్యాదులు రాకుండా, దోమకాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, తదితర వ్యాదులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. బిసి వెల్ఫేర్ ఆఫిసర్ నర్సింహస్వామి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫిసర్ శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు, పురుషోత్తం, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ మహేశ్వరి, వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి, దీపిక, సూపర్‌వైజర్ పుష్పలీల, ఏఎన్ఎం ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటిలో సమస్యలను పరిష్కరించాలి

*మరిపెడ,డిసెంబర్10,ప్రభాతవార్త:*




మరిపెడ మున్సిపాలిటిలో పేరు కపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలో సిపిఎం మండలశాఖ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించి ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 77సంవత్సరాలు గడిచినా నేటికి ప్రజలకు కనీస సౌకర్యాలు తీర్చడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయన్నారు. రాష్ట్రంలో మార్పుకోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. మున్సిపాలిటిలో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ కాలువల డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించారు. రేషన్‌కార్డులు, ఆసరా పెన్షన్‌లకు అర్హులైన వారు అనేకమంది ఉన్నారని వారికి పెన్షన్‌లు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం ఎంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిచో సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలను సమీకరించి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జ ఇల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొంతు మమత, కొక్కు శ్రీదేవి, వెంకన్న, రాములు, ద్వాలి, అచ్చమ్మ, కాసిం, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

*బయ్యారం,డిసెంబర్10,ప్రభాతవార్త:*



క్రీడలు శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవో దేవేంద్రచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సంవత్సరకాలంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం కప్ క్రీడలను నిర్వహించుకోవడం గౌర్వకారణంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడారంగం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ క్రీడల్లో విద్యార్థులు రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికై మండలానికి మంచి పేరు తీసుకరావాలని సూచించారు. తహశీల్దారు విజయ, ఎంపిడివో విజయలక్ష్మి, ఎస్సై తిరుపతి, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, సొసైటి డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్‌రెడ్డి, చెరుకుపల్లి నాగమణి, నర్సయ్య, తమ్మిశెట్టి వెంకటపతి, మండ నాగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల స్థితిగతుల్లో మార్పు రావాలి

### -మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

*మరిపెడ,డిసెంబర్10,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చవలసింది తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదని తెలంగాణ ప్రజల స్థితిగతులను మార్చాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలో ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12నెలలు కావోస్తున్నా ఇప్పటికీ ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలుచేయలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా రాష్ట్రంలో పరిస్థితి తయారైందన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ అమలు చేయడంలో విఫలమైయ్యారన్నారు. ఆసరా పెన్షన్‌ల ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్‌రావు, అచ్యుతరావు, రవీందర్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, రఘు, చెన్నారెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ

*బయ్యారం,డిసెంబర్10,ప్రభాతవార్త:*



బయ్యారం మండలానికి చెందిన వెనిగల్ల రవికుమార్ చేతన ఫౌండేషన్ ద్వారా కమ్మ సంఘం మియాపూర్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ వారి సౌజన్యంతో కుట్టుమిషన్లు, గ్రైండర్లు, తొపుడు బండ్లను మియాపూర్‌లో మంగళవారం పంపిణీ చేశారు. 35మందికి కుట్టుమిషన్లు, 17మందికి తొపుడు బండ్లు, 20మందికి గ్రైండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న చేతన ఫౌండేషన్ రవికుమార్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజం నిర్మించడమే తమ లక్ష్యం అన్నారు. సుమారు 7దేశాల్లో తమ సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తున్నామన్నారు. కాకతీయ కమ్మ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో విద్య, వైద్య రంగాలను ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. అనంతరం విశిష్ట అతిధులుగా సూర్యదేవరసాయి, శేషగిరిరావు, జగదీష్, సాయిబాబాచౌదరి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్‌కె ప్రసాద్, లీలాప్రసాద్, హనుమయ్యచౌదరి, విష్ణుప్రియ, సాంబయ్య, రవికృష్ణ, గిరి, భవాని, ఉమాదేవి,చేతన ఫౌండేషన్ ప్రతినిధులు ముత్తినేని సురేష్, సీతారామయ్య, మాధవి, రమణిలు పాల్గొన్నారు.

## బయ్యారం ఎస్సైని కలసిన యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు

*బయ్యారం,డిసెంబర్10,ప్రభాతవార్త:*
బయ్యారం మండలానికి చెందిన మండ నాగరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన సందర్భంగా మంగళవారం బయ్యారం ఎస్సై తిరుపతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అతనితోపాటు మండలానికి చెందిన కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా ఎన్నికైన తమ్మిశెట్టి వెంకటపతి, సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డిలు ఉన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శిగా గెలుపొందిన వారిని ఎస్సై అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరం సుధాకర్‌రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.



# రుణమాఫీపై బిఆర్ఎస్ పోరుబాట



**ఇనుగుర్తి,డిసెంబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించిన నాటినుండి నేటి వరకు 18వందల మందికి కేవలం 695 మందికే రుణమాఫీ వర్తించిందని, రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని మండల కేంద్రంలోని పెద్దభస్టాండ్ సెంటర్లో బిఆర్ఎస్ నాయకులు ఫోరుబాట కార్యక్రమంలో బాగంగా మంగళవారం ధర్నా నిర్వహించారు. భస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీగా వెళ్ళి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించిన అనంతరం పిఏసిఎస్ ఛైర్మెన్ దీకొండ వెంకన్న,మండల వర్కింగ్ అద్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి మాట్లాడుతూ...కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడం లేదన్నారు.ప్రభుత్వం మూడు విడుతలుగా మాఫీ చేసినా కేవలం రూ. 2లక్షలలోపు మాత్రమే 18వందల మందికి కేవలం 695మందికి మాఫీ జరిగిందని,మిగితా రైతుల నోట్లో మట్టినికొట్టిందన్నారు.ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డి వందశాతం రైతులందరికి రుణమాఫీ చేశామని ప్రకటించడంతో రైతులు అందోళన చెందుతున్నారని,రైతులకు రుణమాఫీ చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలు ఏ మొఖం పెట్టుకుని నిర్వహిస్తున్నారని ఎద్దెవా చేశారు.ఇప్పటికైన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించాలని లేనియెడల నిరవధిక ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బేతుమల్ల చంద్రయ్య, పింగిలి శ్రీనివాస్,జాటోతు హరిచంద్రు నాయక్,గాయపు జయపాల్‌రెడ్డి, గండు నాగయ్య,మద్దెల సుధాకర్, మంగ్యానాయక్, మలిశెట్టి రవి,భూక్య బాలాజీ, గుండ్రపల్లి దేవేందర్,పప్పుల వెంకన్న,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కక్షీదారుల రాజీతో సమస్యల పరిష్కారం : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

**నెల్లికుదురు, డిసెంబర్ 10,ప్రభాతవార్త**



క్షనికావేశాలతో కేసులు వేసుకుని మానసికంగా,ఆర్ధికంగా నష్టపోతున్న కక్షీదారులు మంచి అలోచనతో కేసుల రాజీతో సమస్యల పరిష్కారం లభిస్తుందని స్ధానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు కక్షీదారులకు సూచించారు.మంగళవారం పోలీస్‌స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ....జాతీయ న్యాయసేవాధికార సంస్ధ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్‌ను ఈ నెల 14న నిర్వహిస్తున్నందున భూవివాదాలు,వాహాన ప్రమాధ పరిహార కేసులు,చిట్‌ఫండ్ కేసులు,వైవాహిక కేసులు,ఆస్తి తగాదాలు,అన్ని రకాల ట్రాఫిక్ కేసులతోపాటు అన్ని రకాల రాజీ పడదగిన సివిల్,క్రిమినల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరు వర్గాల కక్షీదారులు అంగికారయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చునని ఈ అవకాశాన్ని కక్షీదారులు వినియోగించుకోవాలని ఎస్సై తెలిపారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామిక చర్య

**గార్ల, డిసెంబర్10 ప్రభాతవార్త:**

సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో ఆందోళన చేస్తున్న ఆశావర్కర్లను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్యలని సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఆశావర్కర్ల యూనియన్(సిఐటియు) ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా ఆందోళనకు బయలు దేరిన ఆశావర్కర్లను అక్రంగా అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బందించిన ఆశావర్కర్లను సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి,తో కలిసి పరామర్శించి అనంతరం అక్రమఅరెస్టులను, పోలీసుల దాఢులను నిరసిస్తు స్థానిక నెహ్రూసెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వం హయాంలో సమస్యలను పరిష్కరించక పోగా నిర్భందాలకు గురిచేసిన ప్రభుత్వంను నిలదీస్తు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రాగానే అశాలకు అన్నిరకాలుగా అండగా నిలుస్తుందని చెప్పిన కాంగ్రెస్ పార్టి ప్రస్తుతం అధికారంలోకి వచ్చినా గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తుందని మండపడ్డారు. చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం ఆశాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వకుండా ఆశాలపై విచక్షణారహితంగా దాఢిచేసి భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.రమణ, మండల నాయకురాలు పి.రమాదేవి, ఉమాదేవి, సుజాత, పుష్పా, ఆశాకుమారి, నాగరత్నం, నిరోషా, జ్యోతి, నమ్మి, మంగమ్మ, దేవి, నిర్మల, భద్రమ్మ, చంద్రమ్మ, కౌసల్య, హైమావతి, అరుణ, తదితరులున్నారు.



## పల్లెదవాఖానలో వైద్యుడు, సిబ్బందిని నియమించాలి

**గార్ల, డిసెంబర్10 ప్రభాతవార్త:**



మండలపరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలోని పల్లెదవాఖానలో వైద్యుడు, వైద్యసిబ్బందిని నియమించి మందులు సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి,లు డిమాండ్ చేశారు. మంగళవారం సబ్‌సెంటర్‌లో వైద్యుడు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని గ్రామశాఖ ఆద్వర్యంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు 16లక్షల వ్యయంతో గతకొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన పల్లెదవాఖానలో వైద్యుడు, ఏఎన్ఎంలు లేకపోవడంతో బి.పి, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు, ఇతర సీజనల్ వ్యాధులతో గ్రామప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైద్యుడు, రెగ్యులర్ ఏఎన్ఎంలను నియమించి, మందులను సరఫరా చేయాలని కోరారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌కు అందించారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామశాఖ నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, కె.బాల, సీతారాం, వంగూరి పద్మ, వీరభద్రం, నరేష్, ఎం.కొండయ్య, చింత ఉపేందర్, సురేష్, సాయి, గ్రామపెద్దలు ఆనంద్, తులిస్య, భద్రు, శ్రీను, సునిల్, సుశీల, తారాసింగ్, మంగమ్మ, సీతా, తులసి, లక్ష్మీ, చ్తఇయా, సునిత, మంగిలాల్, తదితరులున్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జాచేస్తే కఠినచర్యలు

**బచ్చన్నపేట, డిసెంబరు10 ప్రభాతవార్త :**



మండలకేంద్రం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాచేసినట్లు సమాచారం వచినచందని, కబ్జాదారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎన్‌టి.ప్రకాష్‌రావు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట రెవెన్యూ శివారులోని సర్వేనెంబర్ 81, 80ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇండ్ల నిర్మాణం చేపడుతున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ సిబ్బందిని పంపించి సంబంధిత భూమిని పరిశీలించడం జరిగిందని, ఇట్టి ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని, ఎవరైనా అక్రమంగా నిర్మిస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# తొర్రూరు వార్త

## మండలస్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం

**చిన్నగూడూరు,డిసెంబర్10,ప్రభాతవార్త**



చిన్నగూడూరు మండలస్థాయి సీఎం కప్ క్రీడలు మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైనట్లు మండలస్థాయి క్రీడల కన్వీనర్, అభివృద్ధి అధికారి రామారావు, ఎంఈవో రవికుమార్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ప్రపంచ వ్యాప్త క్రీడలకు తెలంగాణ గుర్తింపుగా ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా సిఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నగూడూరు పిడి నగేష్, జయ్యారం పిఈటి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కోటి సంఘటనపై ఆశాల నిరసన

**ఇనుగుర్తి,డిసెంబర్ 9, ప్రభాతవార్త**



హైద్రాబాద్‌లోని కోటి పరిసరాల్లో అశా వర్కర్లు సోమవారం నిర్వహించిన ధర్నాలో మహిళలని చూడకుండా పోలీసులు ప్రవర్తించిన తీరుకు నిరసనగా,మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. సురేష్‌కు వినతిపత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు. అశాలు మెట్టు సుజాత,రాధ,లక్ష్మి,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి

**కురవి,డిసెంబర్10,ప్రభాతవార్త:**

రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దానికి నిరసనగా మంగళవారం రోడ్డుపై ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయన్నారు. నిత్యవసర సరుకుల ధరల వందరోజుల్లో తగ్గిస్తామని ప్రగల్బాలు పలికి కేంద్రంలో నరేంద్రమోడి మూడవసారి అధికారంలోకి వచ్చాక ధరలు నియంత్రణ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు దాసాహం అవడంతో దేశంలో ఆర్థిక వ్యవస్థ క్షీనిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, రమేష్, వీరన్న, మల్లమ్మ, వెంకటమ్మ, నాగమని, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## హైస్కూల్ గ్రౌండ్‌లో సిఎం కప్ క్రీడల సందడి

*గూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడలు మంగళవారం గూడూరులో ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడోత్సవాలను స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం తొలిరోజు మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులతో ఏర్పాటు చేసిన జట్లు వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్నాయి. క్రీడలను ప్రారంభించిన అధికారులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వాలిబాల్ క్రీడా పోటీలో బాలికల విభాగంలో గూడూరు బాలికల ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలవగా అయోధ్యాపురం ఉన్నత పాఠశాల బాలికలు ద్వితీయస్థానం సాధించారు. బాలుర విభాగంలో పొనుగోడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, అయోధ్యాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాల్లో నిలిచారు. గూడూరు ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారయణ, సిఐ బాబురావు,



ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎమ్మీఓ రవికుమార్‌లు సిఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించగా వ్యాయామ ఉపాధ్యాయులు భిక్షపతి, వెంకటేశ్వర్లు, వెంన్న, లక్ష్మి, వెంకటేశ్వర్‌రావు, రాణి, ప్రవీణ్, పుష్పనీల, నాగేష్, రజితలు క్రీడలను ఆడించారు. కాగా రెండవ రోజు బుధవారం కోకో విభాగంలో మండలానికి చెందిన యువతీయువకులకు పోటీలు ఉంటాయని, ఔత్సాహిక క్రీడాకారులు ఆరోజు ఉదయం 10 గంటల కల్లా హైస్కూల్ గ్రౌండ్‌కు చేరుకోవాలని అధికారులు కోరారు.




## కల్వలలో పశువైద్య శిబిరం

*కేసముద్రం, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



మండలంలోని కల్వల గ్రామంలో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్థక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భకోష వ్యాధుల నివారణ, నట్టల నివారణ చికిత్సలు చేసారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణం పొందడానికి పాడి పశువులు, మేకలు, గొర్రెలు కలిగి ఉన్న ంరైతులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆడ దూడలు పుట్టడానికి అవసరమైన సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉందని, పాడి రైతులు దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ కె రఘువీర్, మండలానికి చెందిన గోపాలమిత్రలు ఉప్పలయ్య, యాకాంబ్రం, సుధాకర్, సుబాని పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టులు సరికాదు

*కేసముద్రం, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

తమ డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుతంగా హైదారాబాద్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా ఆశాలను ముందస్తుగా అరెస్టులు చేసి అడ్డుకోవడం సరైంది కాదని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ అన్నారు. ఆశ వర్కర్ల అరెస్టులను నిరసిస్తూ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆశ వర్కర్లతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా స్వల్ప వేతనాలతో మనుగడ కొనసాగిస్తున్న ఆశ వర్కర్ల వేతనాలు పెంచుతామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం లేదని ఆరోపించారు. ఆశ కార్యకర్తలకు నెలకు రూ.18వేలు వేతనంగా ఇస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ వాటిని విస్మరించిందన్నారు. పైగా తమ డిమాండ్ల పరిష్కారం కొరకు తలపెట్టిన



ఛలో హైదరాబాద్‌కు తరలివెళుతున్న ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి పోకుండా అడ్డుకున్నారని, అక్కడ ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలను కూడా పోలీసులు అత్యుత్సాహంతో ఇబ్బందులకు గురిచేసారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తాము ఇచ్చిన ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనితీరుకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ పి సంజీవ పాల్గొని సంఘీభావం తెలపగా ఆశ కార్యకర్తలు మల్లీశ్వరి, పుష్ప, దేవేంద్ర, సువర్ణ, స్పందన, సుజాత, స్వరూప, అమృత, స్వర్ణలత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని ఆత్మహత్య

*కేసముద్రం, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన మహేశ్వరం కాళిదాసు (36) అనే వ్యక్తి మంగళవారం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. తల్లి నాలుగు మాసాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అప్పటి నుండి కాళిదాసు మనోవేదనకు గురయ్యాడని ఇదే క్రమంలలో సోమవారం రాత్రి ఆయన తన ఇంట్లో ఉరి పెట్టుకొని చనిపోయాడని, మృతుడి తండ్రి వేణుమాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 15 న ప్రగతి శీల యువజన సంఘం (పి.వై.ఎల్ ) నిర్మాణ జనరల్ బాడిని జయప్రదం చేయండి

*కొత్తగూడ డిసెంబర్ 10 ప్రభాత వార్త*




: పి.వై.ఎల్ మండల నాయకులు తాళ్లపెల్లి ప్రభాకర్ ఈ నెల 15 న మండల జరిగే కొత్తగూడ గంగారం మండలాల పి. వై. ఎల్ నిర్మాణ జనరల్ బాడీ ని జయప్రదం చేయాలనీ తాళ్లపల్లి ప్రభాకర్ (రాయుడు ) అన్నారు. స్థానిక సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న అవినీతి అసమానతలను కూకటి వేళ్ళతో తుంచి వేసే కర్తవ్యం యువతపై నేడు ఎంతైనా ఉందని వారు అన్నారు.అందుకనే డిసెంబర్ 15న కొత్తగూడ మండల కేంద్రంలో జరుగు ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ కొత్తగూడ గంగారం మండలాల నిర్మాణ జనరల్ బాడీకీ అన్ని గ్రామాల నుండి యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి. వై. ఎల్. నాయకులు ఈసం రామస్వామి,భూక్య స్వామి,బిచ్చు,అనిల్, దేవేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ

*కేసముద్రం, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



కేసముద్రం పోలీస్‌స్టేషన్‌ను మహబూబాబాద్ డిఎస్సీ తిరుపతిరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసారు. వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీసుల కిట్ ఆర్టికల్స్‌ను డిఎస్పీ తనిఖీ చేసారు. పోలీస్‌స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల గురించి అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను ఎస్ఐ మురళీధర్‌రాజును అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే వారి పట్ల అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదుదారులకు తమ సమస్య పరిష్కారమవుతుందన్న నమ్మకం కలిగించాలని కోరారు. డిఎస్పీ వెంట రూరల్ సిఐ సర్వయ్య పాల్గొన్నారు.

## ఆటలతో క్రమశిక్షణ పెంపొందించుకోవాలి

*కేసముద్రం, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు ఆటలతో మంచి ఒరవడి, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని ఎంపిడిఓ జె క్రాంతి అన్నారు. విలేజి కేసముద్రం ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన సిఎం కప్ క్రీడలను ఎంపిడిఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ విద్యార్థులు శారీరక అభ్యాసం వదిలేసి సెల్‌ఫోన్‌లకు అలవాటై చెడు ధోరణలకు పోతున్నారన్నారు. అలాంటప్పుడు ఆటల ద్వారా తమ ప్రవర్తనలో పరివర్తన తెచ్చుకోవాలన్నారు. అటు చదువులు, ఇటు క్రీడలు రెండు కూడా విద్యార్థులకు దోహదపడేవేనన్నారు. సంస్కారం, సభ్యత, పెద్దలు, కన్నవారి పట్ల గౌరవాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హరిప్రసాద్, ఎమ్మీఓ కాలేరు యాదగిరి, హెచ్ఎం వెంకట్రాంనర్సయ్య, పిడిలు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, విజయ్‌చందర్, పద్మ, ప్రణయ్‌ప్రభు, పిఇటిలు రవి, మధు, లలిత, తారక, స్రవంతి, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీఅధ్వర్యంలో తెలంగాణ తల్లి కీ పాలాభిషేకం

*కొత్తగూడ డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అధ్యక్షతన మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈసందర్భంగా మండల అధ్యక్షులు కొమ్మెనబోయిన వేణు మాట్లాడుతూ తెలంగాణ తల్లీ చేతిలోఉన్న బతుకమ్మ ను,కిరీటాన్ని,కాళ్ల కడియలను ఆబరనాలను తీసివేసి తెలంగాణ తల్లినీ అవమానపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా కాలగర్భంలో కలిసిపోతాడని, ఆయన చేసే వెకిలి చేష్టలు కరెక్ట్ కాదని హెచ్చరించారు.తెలంగాణ బతుకమ్మ ప్రపంచం లో ఎక్కడా లేని విధంగా పువ్వులను పూజిస్తూ బతుకమ్మ రూపంలో బతుకునిచ్చే తల్లిగా కొలిచే బతుకమ్మ రూపాన్ని తీసివేయడం హేయమైన చర్య గా భావిస్తున్నాము.భారత మాతకు, తెలుగు తల్లికి కిరీటం ఉన్నప్పుడు భారత మాతబిడ్డ అయిన తెలంగాణ తల్లి కీ కిరీటం ఎందుకు ఉండ కూడదు అని అడుగుతున్నాము.ఇప్పటికీ అయినా రేవంత్ రెడ్డి అనాలోచిత పనులు పక్కకు పెట్టీ మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీల మీద దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్ర్యమానికి కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, మాజీ సర్పంచులు బాణోత్ సుగుణ కిషన్నాయక్, పుల్సం నారాయణ,అజ్మీరా రజిత రమేష్ నాయక్, మాజీ ఎంపిటిసి లు మోకాళ్ల సంతోష రాణివెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంకిత భావంతో నిజాయితీగా ప్రజలకు సేవలందించాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*భూపాలపల్లి క్రైం, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

నూతనంగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన పీసీలు అంకితభావంతో, నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 9నెలల బేసిక్ శిక్షణను పూర్తిచేసుకొని జిల్లాకు వచ్చిన పోలీసు కానిస్టేబుల్‌లతో ఎస్పీ సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలీస్ ఉద్యోగం అనేది నిత్యం ఒత్తిడితో కూడుకున్న ప్రొఫెషన్ అని, ప్రతికూల పరిస్థితులలో కూడా ఉద్యోగం చేయవలసి ఉంటుందని అన్నారు. జిల్లా నుండి పోలీస్ శాఖకు మొత్తం 52మంది



అభ్యర్తులు ఎంపికయ్యారని, 6మంది సివిల్, 46మంది సాయుధ దళ(ఏఆర్) కానిస్టేబుళ్లు ఉన్నారన్నారు. పోలీసు శాఖ ప్రధానంగా ప్రజల రక్షణ కోసం పనిచేస్తుందని, పౌరుల హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీసు ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అలాగే శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు దేశంలో గుర్తింపు ఉన్నదని, యూనిఫాంలో నూతన కానిస్టేబుల్లు చేసే పనులను ప్రజలు గమనిస్తుంటారని, మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్, నూతన కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆలోచనా పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

## - వైజ్ఞానిక ప్రదర్శన శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందిస్తుంది

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*జనగామ టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త :*

ప్రతీ విద్యార్థికి ఆలోచనా పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని, అలాగే వైజ్ఞానిక ప్రదర్శన శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. జనగామ జిల్లకేంద్రంలోని నెహ్రూపార్కు సమీపంలోగల సెయింట్‌పాల్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి బాల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకల్లో భాగంగా మంగళవారం జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా హాజరై విజ్ఞానవంతులైన శ్రీనివాస రామానుజన్, సీవీరామన్, అబ్దుల్‌కలాం చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్‌స్పైర్ మనక్, జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన రెండూ ఒకేసారి నిర్వహించామన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి వెళతాయన్నారు. విజ్ఞానం ఆవిష్కరణ రెండు



వేర్వేరు అని, విజ్ఞానం అనేది మానవ మనుగడకు ఉపయోగపడే విధంగా ఆలోచించడమేనని, ఆవిష్కరణ అంటే మానవ మనుగడకు ఉపయోగపడే వాటిని తయారు చేసుకోవడమని తెలిపారు. ఇన్‌స్పైర్ అవ్వని విద్యార్థుల్లో ఈ వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందింస్తుందని వివరించారు. ఆలోచన పరిజ్ఞానం ప్రతీ విద్యార్థికి తప్పనిసరిగా ఉండాలన్నారు. భారత శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని విజ్ఞానాన్ని మానవ మనుగడకు ఉపయోగించుకోవాలని, సైన్స్‌పట్ల జిల్లాలోని విద్యార్థులందరు ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈక్రమంలో వైజ్ఞానిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులను, సైన్స్ అధికారులను అభినందించారు. ప్రదర్శనలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన 265ప్రయోగాలను ప్రదర్శించగా ఇందులో భాగంగా సైన్స్ ప్రదర్శనలో 205ప్రయోగాలు, ఇన్‌స్పైర్ లో 60ప్రయోగాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రదర్శనలో సమాజానికి ఉపయోగపడే శాస్త్రీయ నైపుణ్యం కలిగిన ప్రదర్శనలను ఎంపికచేసి విజేత విద్యార్థులకు ప్రశంసాపత్రాలతోపాటు మెమెంటోలను అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్, జిల్లా సైన్స్‌కోఆర్డినేటర్ ఉపేందర్, డీసీఈబీ సెక్రటరీ చంద్రభాను, మండల విద్యాధికారులు రాజేందర్, పి.నర్సయ్య, రఘునందన్‌రెడ్డి, కళావతి, జానకిదేవి, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు తోటరాజు, బి.శ్రీనివాస్, నరసింహారావు, శ్రీకాంత్‌రెడ్డి, ఏపీవో శ్రీధర్, డీసీఈబీ సహాయ కార్యదర్శి రామరాజు, హెచ్ఎంలు పి.రమేష్, మల్లికార్జున్, శోభన్‌బాబు, రాజేందర్, రమేష్‌బాబు, ప్రకాశం, శోభన్‌రెడ్డి, మద్రెడ్డి, మనోజ్‌కుమార్, కిరణ్, సంగీత, మాధురి, హరిప్రసాద్, రామచందర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

## -పేద గొప్పవారైనా అందరికి సమానహక్కులు ఉండాలి

## -సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

*జనగామ టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త :*

పుట్టిన ప్రతీ మానవుడు పేదవారైనా గొప్పవారైన అందరికి సమానహక్కు ఉండాలని జిల్లాన్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్‌సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. మంగళవారం జనగామ పట్టణంలోని వికాస్ పార్మసీ కళాశాలలో హ్యూమన్ రైట్స్‌డే (మానవ హక్కుల) సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ మానవహక్కుల దినోత్సవం 1948, డిసెంబరు10న ఏర్పడిందని, దీని ముఖ్య ఉద్దేశం పుట్టిన ప్రతీ మానవుడు పేదవారైనా గొప్పవారైన అందరికి సమానహక్కు ఉండాలని అన్నారు. ఆర్టికల్ 1 ప్రకారం అందరు




సమానమైన హక్కులు, సమానమైన మోదా పుట్టుకతోనే అందరికి సమానంగా వర్తిస్తుందని, ఆర్టికల్ 2గొప్ప పేద తేడా లేకుండా సమానమైన హక్కులు కలిగి ఉండాలన్నారు. ఆర్టికల్ 3 భారత రాజ్యాంగానికి లోబడి అందరూ స్వేచ్చగా ఉండాలని తెలియచేస్తుందని, ఆర్టికల్ 4 మీ హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుందని, మీ హక్కును ఎవరైనా హరించినప్పుడు హక్కులకసం పోరాడే హక్కును కల్పిస్తుందని, విద్యహక్కు, పిల్లలు ఆడుకునే హక్కు ఇలా చాలా హక్కులను రాజ్యాంగం కల్పించిందని హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు. జనగామ సీడబ్ల్యుసీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య మాట్లాడుతూ మానవ హక్కుల ఒప్పందం ప్రకారం పిల్లలకు పేదలకు హక్కులను కల్పించడం జరిగిందని, ఇంకా హక్కుల విషయంలో చాలామంది వెనుకబడి ఉన్నారని, సమాజంలో అందరికి సమానహక్కులు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీపీఓ రవికాంత్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, మాట్లాడుతూ బాలల హక్కులతోపాటు చట్టాల గురించి వివరించారు. అదేవిధంగా చైల్డ్‌హెల్ప్‌లైన్ సేవలను గురించి వివరిస్తూ ఎవరైనా ఆపదలో ఉంటే 1098నంబర్‌కు ఫోన్‌చేసి బాలలను కాపాడడంలో ప్రతీ ఒక్క విద్యార్థి ముందుండాలని కోరారు. కార్యక్రమంలో స్కోప్ ఎన్‌జీవో ప్రాజెక్టు కోఆర్డినేటర్ మనోజ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ భోధన బోధనేతర సిబ్బంది, అడ్వకేట్ ఎం.రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ ప్రచురణపై అభ్యంతరాలుంటే తెలుపాలి

## -జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో

*మహబూబాబాద్,డిసెంబర్10,ప్రభాతవార్త:*



గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ ప్రచురుణపై ఎమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌టోప్పో అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారితో కలసి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ ప్రచురుణ అన్ని గ్రామాల్లో ఈ నెల 7న ప్రకటించామని, నాటి నుండి డిసెంబర్ 12వరకు అభ్యంతరాలు ఉంటే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులకు తెలుపాలని సూచించారు. డిసెంబర్ 13న పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యంతరాలు పరిష్కరించి జిల్లా కలెక్టర్ ఆమోదంతో డిసెంబర్ 17న తుది జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 12న మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డిఎల్‌పిఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్‌ను కలసిన దైద వెంకన్న

*మహబూబాబాద్,డిసెంబర్10,ప్రభాతవార్త:*



రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ వి.పి గౌతమ్‌ను హరితమిత్ర అవార్డు గ్రహిత దైద వెంకన్న హైద్రాబాద్‌లోని వారి చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కను అందజేశారు. అనంతరం దైద వెంకన్న మాట్లాడుతూ 16సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం నా జీవితాన్ని అంకితం చేశానన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం లక్షల మొక్కలు నాటి సంరక్షించడంతో అవి నేడు వృక్షాలుగా మారాయన్నారు. నేను, నా కుటుంబం నివసించడం కోసం ఒక ఇల్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# అదాని గ్రూప్ అవినీతిపై పార్లమెంట్‌లో చర్చించాలి

## -ఎంపి పొరిక బలరాంనాయక్

*మహబూబాబాద్,డిసెంబర్10,ప్రభాతవార్త:*

అదాని గ్రూప్ అవినీతి అంశాన్ని పార్లమెంట్‌లో చర్చించాలని మహబూబాబాద్ ఎంపి పొరిక బలరాంనాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పార్లమెంట్ ఆవరణలో ఇండియాకూటమి నేతలతో కలసి ప్రధాని మోడి, అదాని ఒక్కటే అంటూ పోస్టర్లు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఇండియా కూటమి ఎంపిలు పాల్గొన్నారు.



## ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

*డిసెంబర్ 10, ప్రభాతవార్త బాలసముద్రం*




:తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామేర కిరణ్ అన్నారు మంగళవారం రోజున రాంనగర్లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కిరణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకులలలో ప్రభుత్వ పాఠశాలలలో ఈ మధ్య కాలంలో ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థుల మృతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారులే బాధ్యత వహించాలని అన్నారు ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వలనే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు మృతి చెందారన్నారు వారికి నాణ్యమైన భోజనం పెట్టకపోవడం వలన విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో మృతి చెందారన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పూర్తిగా పట్టించుకోవడం లేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించి గురుకుల విద్యార్థులకు పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షురాలు పరిమళ జిల్లా సహాయ కార్యదర్శులు అనుష బిరెడ్డి జస్వంత్ అభిషేక్ సాయికుమార్ రాజ్ కుమార్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాలన తుగ్లక్ పాలన బీఆర్ఎస్వీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గంద్రకోట రాకేష్ యాదవ్

*డిసెంబర్ 10, ప్రభాతవార్త బాలసముద్రం*



:భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ గారి, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గారి, బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ గారి ఆదేశాల మేరకు బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాకేష్ యాదవ్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి పాలన తుగ్లక్ పాలనను తలపిస్తోందని విమర్శించారు. మార్పు అంటే పరిపాలన పరంగా చూపాలని, పేర్లు విగ్రహాలను కాదని హితవు పలికారు. రేవంత్ రెడ్డి ఏడాది పాలన లో చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్ గ్యారంటీలు, 420 హామీల అమలును గాలికి వదిలేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లిని మార్చడం... నాలుగున్నర కోట్ల ప్రజల అభిప్రాయాన్ని భేఖాతరు చేయడమే అని విమర్శించారు. బతుకమ్మను.. తెలంగాణ తల్లి నుంచి విడదీయడం, మన సంస్కృతిని పట్టించుకోకపోవడమే అని అన్నారు. నాడు సోనియాగాంధీని బలిదేవత అని, నేడు తెలంగాణకు తల్లి అనడం రేవంత్ మార్క్ రాజకీయమని, ఆ రాజకీయానికి ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని అన్నారు. ఏడాది పాలల్లో కక్షలు, కూల్చివేతలు అక్రమాలు అవినీతి ఆరోపణలు, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, నిర్బంధాలు తప్ప మరేమీ చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ డిస్టిక్ కోఆర్డినేటర్ ఆరూరి రంజిత్, స్నేహిత్, శ్రీధర్, రాజు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ఎలక్షన్ కమిటీ అధ్యక్షుడిగా వెంకటరత్నం

*గంగారం డిసెంబర్10ప్రభాతవార*

మహబూబాబాద్ జిల్లా ముదిరాజ్ భవనంలో మంగళవారం జరిగిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కన్వీనర్ రామణల లక్ష్మయ్య ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ లు పాల్గొని గంగారం మండలంలోని మడగుడా గ్రామానికి చెందిన సువర్ణపక వెంకటరత్నం నుమహబ ూబాబాద్ జిల్లా ఆదివాసీ హక్కుల ఎలక్షన్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకన్నట్లు, రామణల లక్ష్మయ్య, వట్టం ఉపేందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులులు పాల్గొన్నారు



## కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

*డిసెంబర్ 10, ప్రభాతవార్త బాలసముద్రం*



:కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, రైల్వే డివిజన్, ఇతర డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేఢిల్లీలో మంగళవారం రోజున ఎంపీ వద్దిరాజ్ రవి చంద్ర, ఇతర నాయకులతో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని వారి కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని దాస్యం వినయ్ భాస్కర్ గారు శాలువా తో సత్కరించారు.. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి తో దాస్యం మాట్లాడుతూ... 60 ఏండ్ల స్వరాష్ట్ర స్వప్నం ఎలాగో 40 ఏండ్ల కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కల అని తెలిపారు నాడు ఉద్యమ సమయంలో శ్రీకృష్ణ కమిటీ కి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని, నాటి ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, నాటి పార్లమెంట్ సభ్యులు, మేము కలిసి విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని పొందుపర్చేలా ఒత్తిడి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. న్యాయంగా కాజీపేటకు రావలసిన కోచ్ ఫ్యాక్టరీ పలు రాష్ట్రాలకు తరలి పోయిన తీరును వివరించారు వివిధ దశల్లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కలిసి వచ్చే ఉద్యమ శక్తులతో కలిసి చేసిన పోరాటాన్ని, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు కావాల్సిన స్థలాన్ని సైతం కేసీఆర్ గారి హయాంలోనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అప్పగించిందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ స్థాయికి త్వరిత గతిన అప్ గ్రేడ్ చేయాలని కోరారు. కాజీపేట రైల్వేస్టేషన్ లో కొన్ని రైళ్లు ఆల్ట్ జరగాలని, ప్లాట్ ఫామ్స్ పెంచాలని, ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని కోరారు. వరంగల్ లో ఉన్న రైల్వే స్టేడియంని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రకటనను స్వాగతిస్తున్నాం. ప్రజల అభిష్టాన్ని అర్థం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ... కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ ఏర్పాటును సాధ్యమైనంత త్వరగా చేపట్టాలి కోరారు 60 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని కోరారు. కాజిపేట ఐటీఐ కాలేజీ విద్యార్థులకు స్థానికంగా అప్రెంటిషిప్ కల్పించాలని కోరారు. చిరువ్యాపారులకు వెండింగ్ జోన్లు కట్టించాలని, బోడగుట్ట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్మాణంలో ఉన్న ఫాతిమా బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా రైల్వే శాఖ చర్యలు ఉండాలని కోరారు. రైల్వే సమన్వయం, ఇతర సహకారం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో 47 కార్పొరేటర్ సంకు నర్సింగ్, సీనియర్ నాయకులు నార్ల గిరి రమేష్, కోండ్ర శంకర్, దువ్వ కనకరాజు, బరిగెల వినయ్, గబ్బెట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం ఇద్దరికి గాయాలు

*కొత్తగూడ డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

తృతిలో తప్పిన ప్రమాదం ఇద్దరికీ గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని కొత్తపల్లి వెళ్తుండగా బుర్కపల్లి వాగు వద్ద జరిగింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వర్షాకాలంలో వాగు ఉదృతంగా ప్రయాణించడంతో రోడ్డుకు ఇరుపుల కోతకు గురై పెద్ద రాళ్లతో ఉండడంతో ప్రమాదిక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి కొత్తపల్లి వెళ్లే దారిలోని రాళ్లతోటే వాగ సమీపంలో లారీ ఎదురుగా రావడంతో బైక్అదుపుతప్పి వాగు గుంతలో పడిపోయిన బోడ సాయిరాం, గాదే రష్మిక, ఇద్దరికి గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

*కొత్తగూడ డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మండల కేంద్రం లో ఏబీవీపీ 43 వ రాష్ట్ర మహా సభల పోస్టర్ ల ను స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఏబీవీపీ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తూ విద్యార్థులను దేశభక్తులుగా తయారు చేస్తుందని, విద్యార్థులలో సేవాభావాలను పెంపొందిస్తూ సామాజిక సేవలు ముందు ఉంచుతూ జాతీయ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తుందని అన్నారు. ఏ విధంగా విద్యార్థులు అసంఘటిత కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిందర్ పూర్వ కార్యకర్తలు బోనాల ప్రవీణ్ ,బోడ నవీన్ నాయక్, గూడూరు దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను గాలికివదిలేసిన రేవంత్ సర్కార్

*గంగారండిసెంబర్10ప్రభాతవార్త*



గంగారం మండల కేంద్రంలోని మంగళవారం బీఆర్ ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలోమండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆంక్షలు విరుద్ధంగా ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు 2007 లో తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ కెసిఆర్ ఈ రాష్ట్ర మేధావులతో అందరితో చర్చించి రూపకల్పన చేసినటువంటి తల్లి తెలంగాణ తల్లి ఆ విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం తో కూడిన తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసి దీనినే తెలంగాణ తల్లి అని అనాలని లేదంటే ప్రజలను జైలుకు పంపిస్తానని తుగ్లక్ మాటలు మాట్లాడుతున్నాడు ఇలాంటి వ్యక్తి వల్ల ఈ రాష్ట్రానికి కాదు చివరికి కాంగ్రెస్ పార్టీకి కూడా నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి తన పద్ధతులు మార్చుకోవలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో మీరు చెప్పినటువంటి హామీలు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పేదలకు ఇల్లు,మహిళలకు గృహలక్ష్మి కింద2500 రూపాయలు, మరియు స్కూటీలు, రైతు భరోసా,పెన్షన్లు డబుల్,చేస్తాం అని చెప్పిన వాగ్దానాలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటూ నీవు చెప్పనటువంటి ఎన్నికల హామీలలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తానని, గాని మూసి ప్రక్షాళన చేస్తానని గాని,పేదల ఇల్లు కూలుస్తానని గాని, ఏ ఎన్నికల సభలోనైనా చెప్పారా హామీలకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి అని నిలదీశారు ఈ కార్యక్రమంలో గోగ్గల లక్షయ్య, దుర్గం నారాయణ, ఇర్ప బుచ్చయ్య, ఇర్ప రఘుపతి, గుంట నరసయ్య, జెజ్జరి నరసిగరావు,జనగాం వెంకన్న జనగాం వీరస్వామి మరియు సోషల్ మీడియా కోఆర్డినేటరు జనగాం రవి తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన మండల స్థాయి సీ ఎం కప్ టోర్నమెంట్

*కొత్తగూడ డిసెంబర్ 10 ప్రభాతవార్త :*



మండల స్థాయిలో జరిగే సీ ఎం కప్ ఆటల పోటీలు మంగళ వారం రోజున గిరిజన ఆశ్రమ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రారంభ మైనాయి. ఈ కార్యక్రమంలో సీ ఎం కప్ మండల కన్వీనర్, ఎం పి డి ఓ రవీంద్ర ప్రసాద్ ముఖ్య అతిథి గా పాల్గొని వాలీబాల్, పరుగు పందెం ప్రారంభోత్సవం చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలలో గెలిచే క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, హై స్కూల్ హె చ్ ఎం ధరావత్ సారయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివప్రసాద్, స్పోర్ట్స్ ఆర్గనైజర్లు సుంచ కొమ్మలు, వట్టం సుమలత, వెల్దండి మాధవి, రజిత, ఇర్ప దేవేందర్, కోచ్ లు ధనాజీ, సుధీర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం

*నేరేడుచర్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు నియోజకవర్గ బి అర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు గ్రంథాలయ మాజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కెండేయలు కౌన్సిలర్ తాళ్లూరి సాయి మాజీ సహకార సంఘం చైర్మన్ అనంత్ శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి జిలకర రామస్వామి లావుడ్య శ్రీను నాయక్ కొప్పు రామకృష్ణ బొడ్డుపల్లి సుందరయ్య హుస్సేన్ మద్రు శ్రీనివాసరావు సైదిరెడ్డి భిక్షమారెడ్డి లకుమల్ల రవీందర్ సత్యనారాయణ వినాయక రావు, రామ్ రెడ్డి భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

